జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528


రంగారెడ్డి  గురువారం 25 డిసెంబర్ 2025  సంపుటి : 15  సంచిక : 281  వెల: రూ.5  పేజీలు: 08  RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com

## పీపీపీ విధానంపై


# వెనక్కు తగ్గం



- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి
- టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి
- ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

మెడికల్ కాలేజీల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న పీపీపీ విధానంపై వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని.. పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందుకు వెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్ష సందర్భంగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థిక సహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద... సామాజికఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ - మిగతా3లో



### భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ

- దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది
- గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



### మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- 40 శాతం కాలుష్యానికి కారణం రవాణారంగమే
- శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది
- శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి.

## ఆదాయం వచ్చేలా రుషికొండ ప్యాలెస్

# వినియోగం

- నిర్వహణకు ముందుకొచ్చిన తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు
- ఈ నెల 28న మరోసారి భేటీ
- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్



**అమరావతి**

ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, - మిగతా3లో

### ‘మహా’ సంచలనం.. 20 ఏళ్లకు కలసిన ‘ఠాక్రేలు’



- ఇద్దరు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం
- ఈ సభలో ఉద్ధవ్ ఠాక్రే భావోద్వేగంతో మాట్లాడారు
- ముంబై మహానగర పాలక సంస్థ (బీఎంసీ)తో పాటు ఇతర కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరాలంటే ఈ కలయిక అనివార్యం

### రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి



- త్వరలో అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ సేవలు
- ఉత్తరప్రదేశ్ కేంద్రంగా శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు నిర్వహించనున్నది
- అల్ హింద్ ఎయిర్‌ను కేరళకు చెందిన అల్ హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తున్నది.
- మరోవైపు ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై బిగ్ అక్టోబర్‌లో విమాన సేవలను నిలిపివేసింది.
- ప్రస్తుతం తొమ్మిది దేశీయ విమానయాన సంస్థలు పనిచేస్తున్నాయి



### ఆకాశమే హద్దు

- ఇస్రో ‘బాహుబలి’ ఘనవిజయం!
- అంతరిక్షం నుంచే నేరుగా 5జీ!
- నింగిలోకి అతిపెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్
- అంతరిక్షం నుంచి నేరుగా మొబైల్‌కు ఇంటర్నెట్
- ఢీకొనే ముప్పు తప్పించేందుకు 90 సెకన్ల పాటు నిలిపివేత
- తర్వాత విజయవంతంగా ప్రయోగం



### సుపరిపాలన యాత్రకు విశేష స్పందన

- ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారు
- అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి
- సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు
- జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి

## మాట ఇచ్చారు..

# ఇప్పటం వెళ్లారు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు
- నాగేశ్వరమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం
- జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారనే ఆరోపణలు అప్పట్లో వెల్లువెత్తాయి
- ఆ సమయంలో పవన్ కళ్యాణ్ ఆ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు



**అమరావతి**

సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామానికి వెళ్లారు. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారనే ఆరోపణలు అప్పట్లో వెల్లువెత్తాయి. ఆ సమయంలో పవన్ కల్యాణ్ ఆ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయన్ను - మిగతా3లో

# వై.ఎస్.జగన్ అక్రమాస్తుల కేసు మళ్లీ మొదటికి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు దశాబ్ద కాలంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లోనే కాకుండా, న్యాయ వ్యవస్థలోనూ ఒక సంచలనంగా మారింది. 2011లో ప్రారంభమైన ఈ కేసు విచారణ, అనేక మలుపులు తిరుగుతూ నేటికీ ఒక కొలిక్కి రాలేదు. తాజాగా నాంపల్లి సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి. రఘురాం బదిలీ అవ్వడం, ఆయన స్థానంలో కె. పట్టాభిరామారావు నియామకం జరగడంతో ఈ కేసు విచారణ మళ్లీ మొదటికి వచ్చిందనే చర్చ మొదలైంది. ఈ కేసు విచారణ నత్తనడకన సాగడానికి అనేక కారణాలున్నాయి.కేసు విచారణలో ఎదురవుతున్న అతిపెద్ద అవరోధం న్యాయమూర్తుల బదిలీలు. జగన్ అక్రమాస్తుల కేసులో వేల పేజీల డాక్యుమెంట్లు, వందలాది సాక్ష్యాలు, 11 ఛార్జ్‌షీట్లు ఉన్నాయి. ఒక న్యాయమూర్తి ఈ కేసు పూర్వాపరాలను అర్థం చేసుకుని, విచారణను ఒక దశకు తీసుకొచ్చే సమయానికి వారు బదిలీ అవుతున్నారు. కొత్తగా వచ్చే న్యాయమూర్తి మళ్లీ మొదటి నుండి కేసును అధ్యయనం చేయాల్సి రావడం వల్ల విచారణ ప్రక్రియ నిరంతరం జాప్యం అవుతోంది.సీబీఐ ఈ కేసులో దాదాపు 11 ప్రధాన ఛార్జ్‌షీట్లు దాఖలు చేసింది. ఇందులో పెట్టుబడులు, క్విడ్ ప్రో కో భూ కేటాయింపులు వంటి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయి.



నిందితులు తమపై ఉన్న ఆరోపణలను కొట్టివేయాలని కోరుతూ డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడం వల్ల ప్రధాన విచారణ ప్రారంభం కావడం లేదు. అంతేకాక, విచారణ జరుగుతున్న ప్రతిసారీ ఏదో ఒక సాంకేతిక కారణాన్ని చూపుతూ అనుబంధ పిటిషన్లు వేయడం వల్ల కోర్టు సమయం వృధా అవుతోంది.కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ , ఈడీ ( లపై కూడా పలు విమర్శలు ఉన్నాయి. విచారణను వేగవంతం చేయడంలో ఈ సంస్థలు విఫలమవుతున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లు లేదా వ్యూహాత్మక జాప్యం వల్లనే సీబీఐ కోర్టులో గట్టిగా వాదనలు వినిపించడం లేదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలనాపరమైన కారణాలను చూపుతూ వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు పొందేవారు. ప్రధాన నిందితులు కోర్టుకు హాజరు కాకపోవడం, వారి తరపు న్యాయవాదులు వాయిదాలు కోరడం వల్ల విచారణ ముందుకు సాగడం లేదు. సీబీఐ కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు, నిందితులు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించి స్టే తీసుకురావడం లేదా విచారణపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల విచారణ ప్రక్రియ నిలిచిపోతోంది. ఒక ఛార్జ్‌షీట్‌పై విచారణ జరుగుతున్నప్పుడు మరొక దానిపై స్టే రావడం వల్ల గందరగోళం ఏర్పడుతోంది.న్యాయమూర్తి కె. పట్టాభిరామారావు బాధ్యతలు చేపట్టడంతో, ఈ కేసు మరోసారి కీలకాంశంగా మారింది. అయితే, కొత్త న్యాయమూర్తి ఈ భారీ కేసును ఎంత వేగంగా అర్థం చేసుకుంటారు, దర్యాప్తు సంస్థలు ఎంతటి సహకారాన్ని అందిస్తాయి అనే దానిపైనే ఈ కేసు భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సామాన్య ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం కలగాలంటే, ఇలాంటి కీలక కేసుల్లో విచారణ కాలపరిమితితో కూడి ఉండాలని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గొల్లపూడిలో శాటిలైట్ రైల్వేస్టేషన్


**విజయవాడ :** గొల్లపూడిలో కొత్త శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రిని కోరారు. దీనివల్ల విజయవాడ స్టేషన్‌పై భారం తగ్గుతుందని, అమరావతి కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. అలాగే, కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద నీటి సమస్యను పరిష్కరించి, రైళ్ల రాకపోకలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై రైల్వే మంత్రి నిర్ణయం కీలకం కానుంది.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా శాటిలైట్ రైల్వే స్టేషన్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గొల్లపూడి సమీపంలో శాటిలైట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.. వినతిపత్రం సమర్పించారు. గొల్లపూడిలో శాటిలైట్/హాల్ట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తే విజయవాడ రైల్వేస్టేషన్ పై భారం తగ్గుతుందని ఎంపీలు వివరించారు. ఈ శాటిలైట్ స్టేషన్ ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం బల్బ్‌లైన్స్ చుట్టూ ఖాళీ స్థలాలున్నాయని, వాటిని రైల్వే అవసరాలకు సులభంగా సేకరించవచ్చని రైల్వేమంత్రికి వివరించారు. ఈ ప్రాంతం కొత్త రైలు, వాయుమార్గాలతో అనుసంధానం కానుందని.. అమరావతి రైల్వేలైన్ నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. ఈ ప్రాంతం విజయవాడ నగరానికి అన్ని సౌకర్యాలకు సెంటర్‌గా ఉంది కాబట్టి, గొల్లపూడిలో హాల్ట్/శాటిలైట్ స్టేషన్ నిర్మించాలన్నారు.అలాగే అంతేకాదు కొండపల్లి రైల్వేస్టేషన్ దగ్గర నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుంచి కృష్ణా మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్‌పై నీరు చేరకుండా నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఎంపీలు కోరారు. ఈ రెండు సమస్యల పరిష్కారం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుండి విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్‌పై మురుగునీరు, వర్షపునీరు నిలిచిపోవడం వల్ల రైళ్ల రాకపోకలకు భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారు వివరించారు.చిన్నపాటి వర్షం వచ్చినా ఇక్కడ నీరు నిలిచిపోతోందని, దీనివల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రికి తెలిపారు.ఈ



సమస్యను పరిష్కరించడానికి, ట్రాక్ పక్కన డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు నిర్మించి వర్షపునీరు సులభంగా వెళ్లిపోయేలా చూడాలని వారు కోరారు. ఇందుకోసం వెంటనే నిధులు కేటాయించి, పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రయాణికుల భద్రత కూడా మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మరి ఎంపీల ప్రతిపాదనలపై రైల్వే మంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.'కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్ వెంట మురుగునీరు, వర్షపు నీరు నిల్వ అవుతున్న సమస్యలను కూడా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి గారికి వివరించాను. వర్షాకాలంలోనే కాకుండా సాధారణ వర్షపాతం సమయంలో కూడా శాస్త్రీయంగా రూపొందించిన డ్రైనేజ్ నెట్వర్క్, క్రాస్ డ్రైనేజ్ నిర్మాణాలు, కాలువలు అనుసంధానం లేకపోవడం వల్ల ట్రాక్ వెంట మురుగు నీరు నిల్వవుంటుందని తెలియజేశాను.. ఈ నీటి నిల్వల వల్ల స్థానిక నివాసితులు, పరిశ్రమలు ముఖ్యంగా కృష్ణ మిల్క్ యూనియన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపాను. ఈ ప్రతిపాదనకు అమల్లోకి వస్తే విజయవాడ నగరంలో రైల్వే రవాణా మరింత సవ్యంగా మారడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, రైల్వే భద్రత, పరిశ్రమలు, స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆశభావం వ్యక్తం చేశాను.. ఈ ప్రతిపాదనలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించారు' అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

# బాలినేనికి కలిసి రాని కాలం

**ఒంగోలు :** బాలినేని శ్రీనివాస్ రెడ్డి. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా.. సీనియర్ పొలిటీషియన్‌గా పేరున్న బాలినేని ఒంగోలులో మంచి పట్టున్న నేత. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు.. ఆ పార్టీలో అసంతృప్తిగానే కొనసాగారు బాలినేని.గత ఎన్నికల తర్వాత..జనసేన గూటికి చేరారు. వైసీపీలో మంత్రిగా పనిచేసినా..తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని..రెండున్నరేళ్లు మాత్రమే మంత్రి ఇచ్చారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ చాలాసార్లు అలకపాన్పు ఎక్కారు. ఎన్నికలకు ముందే జనసేనలో చేరాలని అనుకున్నా సమీకరణాలు సెట్ అవ్వకపోవడంతో వెయిట్ చేశారు.ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ నేరుగా బాలినేనిని పార్టీలోకి తీసుకున్నారు. ఆయన కూడా ఉత్సాహంగా జనసేనలో చేరారు. బాలినేని జనసేనలో చేరి ఏడాది దాటినా ఇప్పటికీ పార్టీలో సెట్ అయిపోలేదట. పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు అటు వైసీపీ నేతలు అప్పుడప్పుడు ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నారు.ఇటు కూటమి పార్టీల లీడర్లు కూడా.. బాలినేని వైసీపీ కోవర్ట్ అంటూ టార్గెట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒంగోలు జిల్లాలో బాలినేనికి పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదట. అక్కడున్న లోకల్ టీడీపీ లీడర్లు బాలినేనికి వ్యతిరేక గళం వినిపిస్తూనే ఉన్నారు. ఇక జనసేన మెల్లిగా బాలినేనిని ఓన్ చేసుకుంటున్నా అప్పుడప్పుడు కొన్ని సమస్యలు, ప్రోటోకాల్ ఇష్యూస్ వస్తున్నాయ్.ఇవన్నీ గమనించిన పవన్ కల్యాణ్ బాలినేనిపై సాఫ్ట్ కార్నర్ చూపిస్తున్నారట. బాలినేనికి రెండు వైపులా ఇబ్బందులు ఉన్నాయని పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. పైగా అన్నీ తట్టుకుని నిలబడుతున్నారంటూ బాలినేనిని అభినందించారు పవన్. దీంతో అధినేత మనసులో చోటు సంపాదించుకున్న బాలినేనికి త్వరలోనే ఏదో ఒక పదవి ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది.బాలినేనిని పార్టీలోకి తీసుకున్నప్పుడే ఆయనకు ఎమ్మెల్సీ పోస్ట్



ఇవ్వాలనుకున్నారట పవన్. ఆ టైమ్‌లో ఈక్వేషన్స్ కుదరలేదంటున్నారు. నాగబాబును మండలికి పంపడంతో జనసేనకు అవకాశం లేకుండా పోయిందట. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ స్థానాన్ని బాలినేనికి ఇవ్వాలని డిసైడ్ అయ్యారట.ఆ బెర్త్ విషయంలో కూడా చిక్కు వచ్చి పడింది. జయమంగళ వెంకటరమణ రాజీనామాను మండలి ఛైర్మన్ ఆమోదించకుండా చాలా కాలంగా పెండింగ్‌లో పెట్టారు. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలోకి వెళ్లింది. జయమంగళ రిసిగ్నేషన్ యాక్సెప్ట్ అయితే ఎమ్మెల్సీ స్థానం బాలినేనికి ఇవ్వడానికి రెడీగా ఉన్నారట పవన్.అయితే మండలి ఛైర్మన్ ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనని బాలినేని ఎదురుచూడక తప్పట్లేదు. దీంతో మొత్తానికి బాలినేనికి టైమ్ బాలేదన్న చర్చ జరుగుతోంది. అధికార పార్టీలో ఉన్నానన్న ఫీల్ లేకుండా పోయిందంటున్నారు. వైసీపీలో ఎలా అయితే ఇబ్బంది పడ్డారో జనసేనలో కూడా అంతకు మించి ఇబ్బందులు పడుతున్నారట బాలినేని. అయితే జనసేన అధినేత పవన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉండటం బాలినేనికి కలిసొచ్చే అంశమంటున్నారు. బాలినేనికి కోరుకున్న పదవి దక్కేదెప్పుడో చూడాలి మరి.

## ఆదాయం వచ్చేలా రుషికొండ ప్యాలెస్ వినియోగం

-మొదటిపేజీ తరువాయి

ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హోటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్ లైన్ జీవోఎం మీటింగ్ లో చర్చిస్తామన్నారు.ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నామన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మంత్రులు విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హోటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్ లోని చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వధా అయిందన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం తదుపరి భేటీలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రుషికొండ ప్యాలెస్ వైట్ ఎలిఫెంట్ లా మారిందని విమర్శించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. పర్యాటక శాఖకు ఏటా రూ. 7కోట్ల అత్యధిక ఆదాయాన్ని తెచ్చే రిసార్ట్స్ స్థానంలో గత ప్రభుత్వం భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని తద్వారా ఆదాయం కోల్పోగా ప్రతి నెలా రూ. 25 లక్షల నిర్వహణ భారం పర్యాటక శాఖపై పడిందన్నారు. అందుబాటులో ఉన్న ల్యాండ్ లోనే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, ప్రజలకు సందర్శనార్థం ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. సముద్రం ఆటుపోటుల వల్ల రుషికొండ కింద ఉన్న 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. 9 ఎకరాలు ఉందని ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందన్నారు.

## పీపీపీ విధానంపై వెనక్కు తగ్గం

-మొదటిపేజీ తరువాయి

పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్య రంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60 శాతం ఆర్థిక మద్దతులో చెరో 30 శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహా ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6వ తేదీన నిర్వహించిన ప్రీబిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు. అనంతరం కుప్పంలో పైలెట్ గా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలు పైనా సీఎం అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని సీఎం ఆరా తీశారు.

## మాట ఇచ్చారు.. ఇప్పటం వెళ్లారు

-మొదటిపేజీ తరువాయి

కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు.

## సుపరిపాలన యాత్రకు విశేష స్పందన

**విజయవాడ :** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు.

## సోషల్ మీడియా వారియర్స్ ఆర్తనాదాలు

**విశాఖపట్టణం :** వైసీపీ కార్యకర్తలు సాయం కోసం అల్లాడిపోతున్నారు. వైసీపీ కోసం విదేశాల్లోఉన్నా కెరీర్ ను నిర్లక్ష్యం చేసి మరీ పార్టీ కోసం పని చేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ కు గురైతే కనీసం పార్టీ నుంచి పట్టించుకునేవారు లేకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవలి కాలంలో ఇలాంటి వారు పెరిగిపోతున్నారు. కానీ పార్టీ నుంచి మాత్రం సాయం అందకపోవడంతో వారిని ఆందోళనకు గురి చేస్తోంది.చదువు కోసమో.. ఉద్యోగం కోసమో అమెరికాకు వెళ్లిన కృష్ణారెడ్డి అనే వైసీపీ కార్యకర్త.. అక్కడి నుంచి సోషల్ మీడియా వారియర్ గా పని చేస్తూంటారు. కూటమి నేతలను ట్రోల్ చేయడం, అసభ్యంగా పోస్టులుపెట్టడం వంటివి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు కామన్ కాబట్టి విదేశాల్లో ఉన్నా అవన్నీ చేస్తూంటాడు. అయితే హఠాత్తుగా అతను బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు.డల్లాస్‌లో జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు కృష్ణారెడ్డికి వైద్య సాయం కోసం వెయ్యి డాలర్లు ఇచ్చారు. ఆయన వ్యక్తిగతంగా సాయం చేశారు. కృష్ణారెడ్డి వైద్య ఖర్చుల భారం భారీగా ఉండటంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు 'ఉనీఈబీనిటఓవ' ద్వారా విరాళాలు సేకరిస్తున్నారు. రెండున్నర లక్షల డాలర్లు సాయంకావాలని కోరుతున్నారు. కొంత మంది స్పందిస్తున్నారు. కానీ పార్టీ పరమైన సాయం ఇంకా ప్రకటన రాలేదు.

### కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ అని చెప్పారు...!!

# మరి మహిళలను ఎందుకు స్టాప్‌ల వద్ద ఎక్కించుకోవడం లేదు..!!




### ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యమా...
### ఆర్టీసీ డిపో వైఫల్యమా....
### లేక ప్రభుత్వ లోపమా...!!!
### పలువురు మహిళలు,స్థానికులు ఆవేదన...!!

**జి.కొండూరు:( డిసెంబర్ 24, ప్రజా జ్యోతి రిపోర్టర్, జి.కొండూరు):**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీలో మహిళలకు ఉచితంగా ప్రయాణించేటందుకు....ఉచిత బస్సు పదకాన్ని ఏపీలో తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఉచిత బస్సు పదకం ద్వారా అత్యధిక మంది మహిళలు తమ సొంత వ్యాపారాలు నిమిత్తం అలాగే హాస్పటల్ కు వెళ్ళేటందుకు.... పలు రకాల పనులు నిమిత్తం ఈ ఉచిత బస్సు పథకం ద్వారా ఏపీలో మహిళలందరికి కొండంత భరోసాగా... ఉచిత బస్సు పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.ఏపీ ప్రభుత్వం ఉచిత బస్సుల ప్రయాణం కోసం..పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యానికి కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయుటకు ఆధార్, ఓటరు, రేషన్ కార్డు వంటివి చూపించి జీరో ఫేర్ టికెట్ పొందాలని... ప్రభుత్వ షరతులు పెట్టింది. ఈ ఉచిత బస్సులు ద్వారా మహిళలు ఏపీ లో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చని ఎటువంటి టికెట్టు లేకుండా తమ గమ్య స్థానాన్ని చేరుకోవచ్చని కూటమి ప్రభుత్వం చెప్పడంతో.... ఇదే తరహాలో మహిళలు ఈ ఉచిత బస్సు ప్రయాణం చేపడుతున్నారు. ఇదే తరణంలో మహిళలు ప్రయాణం చేసేటందుకు ఉచిత బస్సులు ఆపుతుంటే.... డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా బస్సు ఖాళీగా ఉన్న మహిళలను చూసి... చూడనట్టుగా బస్సును ఆపకుండా వెళ్ళిపోతుండడం గమనార్ధం.. వివరాలకు వెళితే.... ఎన్టీఆర్ జిల్లా మైలవరం జి.కొండూరు మండలంలో ఉచిత బస్సు ప్రయాణం చేయుటకు మహిళలు డిపో వద్ద మహిళలు బస్సులు ఆపుతుంటే... బస్సులు ఖాళీగా ఉన్న దాదాపు 5 బస్సులు దాకా ఆపకుండా ఆర్టీసీ డ్రైవర్ చూసి ,చూడనట్టుగా ఆపకుండా వెళ్లిపోయాయని పలు వురు మహిళా ప్రయాణికులు మండిపడుతున్నా రు. ఈ సందర్భంగా నే పలువురు మహిళా ప్రయాణికులు మాట్లాడుతూ.. .అదే డబ్బులు అయితే బస్సును ఎక్కడ పడితే అక్కడ ఆపుతారని... ప్రభుత్వం ఫ్రీ బస్సులు అనేసరికి... మహిళలను కనీసం లెక్కచేయకుండా ఫ్రీగా ఎక్కించుకోవడం ఇష్టం లేక! మహిళలు ఉన్న చోట బస్సును ఆపకుండా... స్పీడుగా తీసుకువెళ్ళడం ఎంతవరకు కరెక్ట్ అంటూ మహిళా ప్రయాణికులు ,స్థానికులు ఆర్టీసీ పై మండిపడుతు న్నారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా... లేక డిపో అధికారుల వైఫల్యమా..... లేక ప్రభుత్వ లోపమా అంటూ.... పలు వురు మహిళా ప్రయాణికులు, స్థానికులు కన్నెర్ర చేస్తున్నారు .ఇలా బస్సు ఆపకుండా వెళితే... మరి ఫ్రీ బస్సు పథకం ఏపి లో ఎక్కడ వర్తిస్తుందని పలువురు మహిళా ప్రయాణికులు ,స్థానికులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.ఒక పక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలందరికీ ఫ్రీ...బస్సు పథకం చెబుతుంటే... మరి ఆర్టీసీ డ్రైవర్ కారణంగా... లేక డిపో వైఫల్యంగా ఇలా జరుగుతుండడం ప్రభుత్వానికి కనపడటం లేదా..?అంటూ పలువురు స్థానికులు మహిళా ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఫ్రీ బస్సు పథకంతో గమ్యం చేరుకోవాలని అనుకునే మహిళలకు బస్సు ఆపినచోట,ఆపి ఎక్కించుకోవలసిందిగా, అలాగే కొంతమంది ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా డిపో ఉన్నతాధికారులు కూడా పట్టించుకోని ఇలాంటి తప్పులు మరలా జరక్కుండా చూడాలని స్థానికులు,మహిళా ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## కామ్రేడ్ రాఘవులు ఆశయాలను కొనసాగించాలి: సిపిఎం నేత మర్లపాటి



**ఎటపాక,డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** సిపిఎం నాయకుడు,అమరజీవి కామ్రేడ్ కాటిబోయిన రాఘవులు 13వ వర్ధంతి సభ బుధవారం ఎటపాక మండలం చింతలగూడెంలో ఘనంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు పాల్గొని రాఘవులు స్తూపం వద్ద నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, రాఘవులు ప్రజా సమస్యలపై, ముఖ్యంగా కార్మిక రంగంలో రాజీలేని పోరాటాలు చేశారని కొనియాడారు.ఆయన పోరాట స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని,ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జంగిలి సంపత్, బట్టా వీరయ్య, దేగల మురళి, మాధవరావు, రాఘవులు ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల ను మహోత్సవాలకు ఆహ్వానిస్తున్న ఈ ఓ



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ ఎమ్మెల్యే వారి క్యాంప్ కార్యాలయంలో, బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో ఉన్న ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం ఘన మద్దిలేటి స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాల సందర్భంగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని దేవస్థానం కార్య నిర్వాహక అధికారి ఈఓ రామాంజనేయులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఘన మద్దిలేటి స్వామి దేవస్థానం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడాలని ఆకాంక్షించారు. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, ఆలయ ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ నరసింహులు, డోన్ ఎం ఆర్ ఓ రవికుమార్, బేతంచెర్ల ఎం ఆర్ ఓ నాగమణి, మరియు కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన వేణుగోపాలస్వామి పవిత్రోత్సవ పూజలు.



**ముత్తుకూరు, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీన ప్రారంభమైన స్వామి వారి పవిత్రోత్సవ కార్యక్రమాలు బుధవారం నాటికి వైభవంగా ముగిసినాయి. ఈ సందర్భంగా చివరి రోజు విశేషమైన పూజలు జరిగినాయి. ఉత్సవ మూర్తులను ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించి గుడి చుట్టూ ప్రదక్షణ చేసినారు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాలను భక్తులు కూడా పవిత్రోత్సవ కార్యక్రమాలకు హాజరై రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. కనుల పండువగా హెూమాలు జరిగినాయి. ఆలయ పాలకమండలి చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి కృష్ణ, పాలకమండలి సభ్యులు సంయుక్తంగా కార్యక్రమము యొక్క ఏర్పాట్లను పర్యవేక్షణ చేసినారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా చేశారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పవిత్రోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా ముగించినామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారించండి : కోట్ల



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం 26వ వార్డు తారక్ రామ్ నగర్‌లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు చూపాలనే లక్ష్యంతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య స్థానిక ప్రజలతో ముఖాముఖి చర్చ నిర్వహించి, త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలు వెల్లడించిన సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ వార్డులో ఇప్పటికే గ్రావెల్ రోడ్డు నిర్మాణంతో పాటు 30 విద్యుత్ స్తంభాలు మరియు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ కి తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు, అనంతరం ఈ వార్డులో డ్రైనేజీ పనులు కూడా ప్రారంభించాల్సిందిగా సూచించినట్లు చెప్పారు. ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారాలు అందించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కోట్ల హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్నే ప్రధాన లక్ష్యంగా చేసుకొని పనిచేస్తోందని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు సమానంగా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## నిర్లక్ష్యం వీడని పంచాయితీ అధికారులు

### రంగసముద్రం పంచాయితీ సెక్రటరీ దృష్టికి తీసుకెల్లినా ఫలిత శూన్యం



**పోరుమామిళ్ళ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ ఎస్టి కాలనీ నియర్ ఎస్టి హాస్టల్ దగ్గర గత ఆరు నెలల నుంచి వాటర్ పైప్ లైన్ డ్యామేజ్ జరిగి ఉంది అధికారులకు ఎంత చెప్పినా చెవిటోని చెవిలో శంఖం ఊదినట్టుగా వ్యవహరిస్తున్నారు మూడు సార్లు పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకుని వెళ్లిన ఇంతవరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు ఇంకా ఎన్ని రోజులు వెయిట్ చేసి చూడాలో అర్థం కావట్లేదు అని ప్రజలు వాపోతున్నారు.

## బద్వేలు లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి



**గోపవరం డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** దళిత వామపక్ష ప్రజా సంఘ నాయకులు ఆర్డీవో ఆఫీసు ఇంచార్జి వెంకటసుబ్బయ్య గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా బద్వేల్ పట్టణ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతం నిత్యం ప్రజలు సమస్యల సాధనకై పోరాడుతున్న వారికి వేదిక అంటూ లేకపోవడం వల్ల ఇబ్బందులు గురవుతున్నారని, అందుకు బద్వేల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఉంటే వారి సమస్యలు విలేకరుల దృష్టికి తీసుకుపోయి సమస్యల సాధనకై కృషి చేయడం జరుగుతుందని బద్వేలలో ప్రెస్ క్లబ్ కు స్థలము భవన నిర్మాణానికి కృషి చేయాలని ఆయన కోరారు ప్రజా సంఘులు వామపక్ష పార్టీలు దళిత ప్రజా సంఘాలు ప్రెస్ క్లబ్ కోసం కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పడిగే వెంకటరమణ, దళిత నాయకులు ముత్యాల చెన్నారాయుడు, బత్తల కూరి జార్జి, డి బిఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, వెంకటసుబ్బయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ST కమిషన్ సభ్యులు వెంకటప్ప కి సన్మానం



**ప్యాపిలి డిసెంబర్ 24 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ST కమిషన్ సభ్యులు వెంకటప్ప ప్యాపిలి పట్టణానికి వచ్చిన ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మనోరమ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ప్యాపిలి పట్టణ ఎరుకల వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన వాటి పరిష్కారం పైన దృష్టి పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ప్రభుత్వం నుండి ఎస్టీలకు అందవలసిన ప్రతిఫలాలను వారికి చేరేలా కృషి చేస్తానని తెలియజేశారు అనంతరం డాక్టర్ ఎల్లప్ప, మనోరమ్మ మరియు ప్యాపిలి ఎరుకల కుటుంబ సభ్యులందరూ కలిసి వెంకటప్ప గారిని సన్మానించడం జరిగింది. సామాన్యుడికి రాజ్యాంగబద్ధమైనటువంటి పదవి దక్కడం ఎరుకల జాతి చేసుకున్నటువంటి అదృష్టమని తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతాల కోసం నిరంతరం కృషి చేయడం వలనే ఇటువంటి విజయాలను సాధించవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఝూన్సీ, మహేంద్ర, శేఖర్, బ్రహ్మేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆహా ఏమి రుచి..బ్రాహ్మణ వంటకాలు.

### పవిత్రోత్సవ పూజల్లో భక్తులకు అన్న సంతర్పణ.



**ముత్తుకూరు, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ఆహా ఏమి రుచి.... సువాసన లతోఘుమఘు మలాడే బ్రాహ్మణ వంటలు, క ృష?పట్నం గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి పవిత్రోత్సవ పూజల్లో భక్తులకు రుచికరమైన నాణ్యమైన అన్నసంతర్పణ తోపాటు ప్రసాదాలు. ఆలయ పాలక మండలి తో పాటు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి క ృష? ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యత ప్రమాణాలతో కూడిన వంటలు చేయించారు. బుధవారం నాటికి ముగిసిన పవిత్రోత్సవ పూజా కార్యక్రమాల్లో భక్తులు రుచికరమైన ఆహారాన్ని పొందారు. వేణుగోపాల స్వామి ప్రసాదం తీసుకున్న ప్రతి భక్తుడు పరవశించిపోయారు. భక్తులు, స్థానికులు అభినందించారు. చేసిన వంటలు వ ృధా కాకుండా పూర్తి స్థాయిలో భక్తులకు అన్నదానం అందింది. ఈ సందర్భంగా భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు...



**ఆత్మకూరు డిసెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్:** ఆత్మకూర్ మున్సిపల్ పరిధిలోని ఎల్ ఆర్ పల్లిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త షకీలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిడిపిఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సూపర్వైజర్ సూచనల మేరకు కార్యకర్త షకీలా ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ సూపర్వైజర్లు క్రిస్మస్ పండుగ గురించి పిల్లలకు తెలియజేశారు,కేంద్రంలోని పిల్లలు క్రిస్మస్ తాత వేషాలలో అలరించారు. అనంతరం సిడిపిఓ పిల్లల చేత కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఆయా,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## జే నారాయణపురంలో అప్పుడే పుట్టిన ఆడ శిశువు మృతదేహం లభ్యం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 24 :** చింతకొమ్మదిన్నె మండలం జే నారాయ ణపురం గ్రామంలో జే కొత్తపల్లి వెళ్లే దారి పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రం ఎదురుగా అప్పుడే పుట్టిన ఆడ శిశువు మ ృతదేహం లభ్యమై కలకలం రేపింది.గ్రామంలోని కంపచెట్ల మధ్యలో రోడ్డుపక్కన ప్లాస్టిక్ కవర్‌లో, ఒక తెల్లని గుడ్డలో చుట్టి శిశువు మ ృతదేహాన్ని పడవేసినట్లు గుర్తించారు. శిశువు బొడ్డుతాడుతోనే ఉండటంతో, జన్మించిన వెంటనే మ ృతి చెందినట్లు అనుమానిస్తున్నారు.రోడ్డుపక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్‌ను అక్కడ ఆడుకుంటున్న పిల్లలు గమనించి తెరిచి చూడగా, అందులో శిశువు మ ృతదేహం ఉన్నట్టు తెలిసింది. వెం టనే గ్రామస్తులకు సమాచారం అందించారు.మృతి చెందిన శిశువు వివరాలు తెలియ కపోవడంతో, ఇప్పపెంట గ్రామ వీఆర్ఓ చైతన్య యువరాజు తదుపరి చర్యల నిమిత్తం చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఎస్ ఐ శ్రీనివాసులు రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు.ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొనగా, శిశువును ఎవరు, ఏ కారణాలతో అక్కడ వదిలివేశారనే అంశంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## క్రిస్టమస్ వేడుకలకు ముస్తాబైన ప్రార్ధన మందిరాలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 24 :** నేడు జరగనున్న క్రిస్టమస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు అయ్యాయి. మండల కేంద్రం రుద్రవరం తోపాటు పెద్ద కంబలూరు, ఎల్లా వత్తుల, చిన్న కంబలూరు, బీరవోలు, శ్రీరంగాపురం, ఆలమూరు, నరసాపురం, ముకుందాపురం, చిత్రేనిపల్లి, ముత్తలూరు, చందలూరు, మందలూరు, ఎర్రగుడిదిన్నె, పేరూరు, ఇతర గ్రామాలలో క్రైస్తవులు చర్చిలకు రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు కలర్ కాగితాలతో ముస్తాబు చేశారు. బుధవారం రాత్రి నుంచి క్రైస్తవులు క్రిస్టమస్ వేడుకలు జరుపుకుంటారు.

## టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్ నియామకం



**ఎమ్మిగనూరు డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడిగా భాస్కర్ల చంద్రశేఖర్ను పార్టీ అధిష'నం నియమించినట్లు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. చురుగ్గా పనిచేసే కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డిలకు క ృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని తెలిపారు..

## అందరూ ఆహ్వానితులే...

## మన శ్రీరామగిరిలో..ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవం





### శ్రీరామగి,దేవస్థానంచైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు...

### ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు...

### తహసీల్దార్ కార్యాలయ ఆర్.ఐ. రామక ృష్ణ..

**వి.ఆర్.పురం,డిసెంబర్24(ప్రజా జ్యోతి)**ముక్కోటి ఏకాదశి శ్రీ సుందర సీతారాముల తెప్పోత్సవ కళ్యాణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి దర్శనోత్సవం చూసితరించి పునీతులు కావాలని,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్,పెందుర్తి సుదర్శన్ రావు, ఏ.ఎస్.డి.ఎస్,చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు,పాలక మండలి సభ్యులు,భక్తులకు విన్న వించారు.బుధవారం,తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణం లో!ఆర్.ఐ, మడకం రామక ృష,చేతులమీదుగా శ్రీసుందర సీతారాములస్వామివారి మొక్కోటిఏకాదశిస్వామివారి పోస్టర్‌ఆవిష్కరించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఈ నెల 29 తారీకున శ్రీ సుందర సీతారాముల స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం వందలాది మంది భక్తులమధ్య పరమపవిత్ర గోదావరినదిలో వేదపండితుల మంత్రోచ్చారణలో అదుతేమైన కార్యక్రమానికి 29 తారీకు అంకురార్పణ చేశారని తెలిపారు. పవిత్ర శబరి,గోదావరి సంఘమ సమీపంలో వందలాధిగా పాల్గొనాలనికోరారు.ఏడాది చివరిలో పుణ్యక్షేత్రం శ్రీరామగిరి పుణ్య గోదావరినదిలో ఈఅదుతే కార్యక్రమాన్ని తిలకిస్తే అమితమైన పుణ్యఫలం కలుగుతుందని భక్తుల విశ్వాసం మని వారు సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,బి.జె.పి,పార్టీ అధ్యక్షులు ముత్యాల రాం బాబు,జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయిక ృష,తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,బీరక సూర్యప్రకాష్ రావు,సొసైటీ మాజీ ఛైర్మన్ముత్యాల చంద్రశేఖర్,వీర్ల శ్రీనివాసరావు, నాళ్లరపు సత్యనారాయణ,పంకు సత్తిబాబు,కమ్మచిచ్చు సత్యనారాయణ,లక్ష్మణ్ రావు, పోడియం శ్రీరామూర్తి,బాగుల అంజన్ రావు,దేవస్థానం ఆలయ అధికారి సాయిబాబు,కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం గా ప్రకటించాలి. జేఏసీ

### ఏమ్మిగనూరు జిల్లా పై మాట్లాడని నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతాం

**నందవరం:** యెమ్మిగనూరు జిల్లా సాధన ఆధ్వర్యంలో నందవరం మండలం లో ధర్నా నిర్వహించడం తో విశేష స్పందన లభించింది అని జేఏసీ నాయకులు రంగయ్య తెలిపారు. ఆదోని జిల్లా కి మేము అడ్డ కాదని అన్ని అర్హతలు ఉన్న యెమ్మిగనూరు ను జిల్లా చేయాలనీ డిమాండ్ చేశారు. కేవలం కొంతమంది రాజకీయ లబ్ది కోసం యెమ్మిగనూరు ప్రజల మనోభావాలను దెబ్బతిస్తున్నారని అభివ ృద్ధి కి అడ్డుకట్ట వేస్తున్నారని ఇక్కడ ఓట్లు సీట్లు మాత్రమే కావాలి అభివ ృద్ధి వద్దని పరోక్షంగా తెలియజేస్తున్నారని ఇది ప్రజలు గమనించాలని తెలిపారు. జిల్లా చేయాల్సి వస్తే భూములు ఏమ్మిగనూరు జిల్లా ఆదోని కాకుండా జిల్లా గా ఏమ్మిగనూరు ను ప్రకటించి ఆదోని ప్రాంతం ని అన్ని రకాలుగా అభివ ృద్ధి చేయాలనీ డిమాండ్ చేశారు. ఆదోని ప్రాంతం సెంటర్ అంటే ఏమ్మిగనూరు రెండు రాష్ట్రాల సరిహద్దులకు సెంటర్ అని తెలిపారు. ఎలాంటి మత ఘర్షణలకు చోటు లేకుండా శాంతి కి నిలయం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోనే తక్కువ క్రైం ఉన్న నియోజకవర్గం ఏమ్మిగనూరు అని తెలిపారు.అలాగే జేఏసీ నాయకులు రాజేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే ప్రక్కన ఆదోని, మంత్రాలయం మరియు క ర్నూలు నగరం ఒక కారిడార్ చేస్తూ ఒక పెద్ద నగరం ఏర్పడుతూ అన్ని రకాల రవాణా వ్యవస్థ ఏర్పడుతుందన్నారు ప్రభుత్వం కి ఖర్చు తగ్గడానికి అన్ని వసతులు పాత భవనలు నిర్మితం అయి ఉన్నాయి అని తెలిపారు. ఐదు నియోజకవర్గలు అభివ ృద్ధి జరగాలి అనే డిమాండ్స్ తో ఉద్యమం ఉద ృతం చేస్తామని తెలిపారు. జేఏసీ నాయకుడు చిన్ని ప్రసాద్ మాట్లాడుతూ ఏమ్మిగనూరు జిల్లా పై ప్రజాప్రదినిధులు స్పష్టమైన సమాధానం చెప్పకపోతే రోడ్లపై తిరగనీయం అని ఇది లక్షల మంది ప్రజల కోరిక అని వారి మనోభావాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు.కార్యక్రమం లో నాయకులు లక్ష్మణ్ పరమేష్ రాజోలుప్ప రామ్ శివ నాని శ్రీను తిమప్ప నందవరం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాయమాటలునమ్మి పోలవరం పరిహారాన్ని బోగస్ సంస్థల్లో జమచేయకండి.

### జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోండి

### చింతూరు ఏ.ఎస్పీ బొడ్డు హేమంత్





**వి.ఆర్.పురం,డిసెంబర్24(ప్రజా జ్యోతి)**అధిక వడ్డీ వస్తుందని ఆశ పెట్టి నిర్వాసితులవద్ద పరిహారం నగదును కాజేసే కేటుగాళ్ల పట్ల,అప్రమత్తంగా ఉండాలని ఏ.ఎస్పీ,బొడ్డు హేమంత్, సూచించారు.గురువారం,మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈసందర్భంగా!మాట్లాడుతూ అత్యాశకుపోయి ప్రైవేటు వ్యక్తుల మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. పోలవరంపరిహారం అందిన గ్రామాలపై పోలీసు శాఖ నిఘా పెట్టామన్నారు.అవాంఛనీయ వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ ఉంటే సమాచారం,ఇవ్వాలని పేర్కొన్నారు.ఆర్థికనేరాల పట్ల ప్రజల్లో అవగాహన అవసరమని వివరించారు.జాతీయ బ్యాంకుల్లోనే నగదును డిపాజిట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు టీడీపీ నూతన జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మిగనూరు బిజెపి ముఖ్య నాయకులు



**ఎమ్మిగనూరు డిసెంబర్24 (ప్రజా జ్యోతి):**తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీమతి గుడిసె క ృషమ్మ గారిని ఎమ్మిగనూరు బిజెపి నాయకులు ఆత్మ నిరార్ భారత్ ఎమ్మిగనూరు మరియు మంత్రలయం నియోజకవర్గం ఇంచార్జ్ గురురాజ్ దేశాయ్ స్వామి, 21 వార్డ్ కౌన్సిలర్ దయాసాగర్, బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ గౌరవనీయులు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కష్టపడిన వారికి తప్ప కుండా న్యాయం చేస్తారని మరొక్కసారి రుజువుచేశారు. కూటమి నియమనిబంధనల ప్రకారం జిల్లలో అన్ని నియోజకవర్గాలలో బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు సమ న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని బిజెపి కౌన్సిలర్లు మధుసూదన్ శర్మ, 02 వ వార్డు కౌన్సిలర్ సురేష్ , సినియర్ బిజెపి నాయకులు నారాయణ, నందవరం మాజీ సర్పంచ్ కాలువ చైర్మన్ రామన్న గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, మండల ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్, నందవరం మండలం బిజెపి సినియర్ నాయకులు కె. శివ పాల్గొన్నారు.

## అత్యాధునిక వైద్య సదుపాయాలతో రేఖానర్సింగ్ హెూమ్ ప్రారంభోత్సవం






**ఎమ్మిగనూరు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలో పార్క్ రోడ్డు నందు అత్యాధునిక వసతులతో రేఖా నర్సింగ్ హెూమ్ ఆసుపత్రిని డాక్టర్ కార్తీక్,డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు.ఈ ప్రారంభోత్సవానికి పలువురు రాజకీయ ప్రముఖులు,డాక్టర్లు,వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కార్తిక్ డాక్టర్ రేఖ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్యం ఆధునిక వసతులతో అందించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు వైద్యం కోసం కర్నూలు వంటి నగరాలకు వేయాప్రాసాలు పడి ప్రయాణం చేసి వెళ్లాల్సి వస్తుందని కర్నూల్ నగరానికి దీటుగా మన ఎమ్మిగనూరు పట్టణంలోని అన్ని వసతులతో వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఆర్థోపెటిక్ విభాగం మరియు స్త్రీ ప్రసూతి సంబంధించి అన్ని చికిత్సలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఎమ్మిగనూరు మరియు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సి కె దిన్నె భారత్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 24 :** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు చింతకొ మ్మదిన్నె మండలంలోని భారత్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సి .కె. దిన్నె ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి విద్యార్థినిలతో ప్రత్యక్షంగా ముఖాముఖీగా మాట్లాడి, వారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ, గౌరవం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన భారత న్యాయ సంహితలోని కీలక చట్టాలు, వాటికి విధించే శిక్షలు, వాటి ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు.మహిళలపై వేధింపులు, గృహ హింస, బాలికలపై జరిగే నేరాల విష యంలో భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసు కోవాలని సూచించారు.అలాగే సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదనిఅపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దనివ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదురయ్యే ప్రమాదాలపై అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్‌నంబర్లను గుర్తు చేశారు:

112 -- అత్యవసర పోలీస్ సహాయం

1091 -- మహిళలపై వేధింపులు

181 -- మహిళల సహాయం / గృహ హింస

1098 -- చైల్డ్ లైన్

1930 -- సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్

సైబర్ మిత్ర -- సైబర్ అవగాహన, సహాయం

మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.కె. దిన్నె ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి కోరారు.




# టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కవితా బొజ్జన్న నియామకం.


పార్టీ బలోపేతమే మా లక్ష్యం.
ఎమ్మెల్యే సురేంద్ర బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కవితా బొజ్జన్న.
టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కవితా బొజ్జన్న.

**కళ్యాణదుర్గం : డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** :తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు,నాయకులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైంది.టీడీపీ అధిష్టానం జిల్లాల వారీగా కమిటీల ఏర్పాటు లో భాగంగా నేడు కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామానికి చెందిన సర్పంచ్ కవితా బొజ్జన్న ను గుర్తించి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం నియమించింది.నిబద్ధత గల నాయకత్వానికి దక్కిన గౌరవంగా స్థానిక నాయకులు,కార్యకర్తలు ఈ నియామకాన్ని స్వాగతిస్తున్నారు.ఈ అవకాశం దక్కినందుకు శాసన సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ సందర్భంగా సర్పంచ్ కవితా బొజ్జన్న మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి మరియు ముఖ్యంగా సీఎం చంద్రబాబు కు,కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబుకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, పేర్కొన్నారు.అదే విధంగా సురేంద్ర బాబు గారి దిశానిర్దేశంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం,కార్యకర్తల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని సర్పంచ్ కవితా బొజ్జన్న,టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# డోన్ లో ముస్తాబైన ప్రార్థన మందిరాలు





**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం క్రిస్మస్ పండుగకు ఘన స్వాగతం పలుకుతోంది. పట్టణంలోని ప్రార్థన మందిరాలు క్రిస్మస్ వేడుకల కోసం సర్వం సిద్ధమయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలు, క్రిస్మస్ తారలు, పూల అలంకరణలు, యేసుక్రీస్తు జనన ఘట్టాలను ప్రతిబింబించే ప్రత్యేక ఏర్పాట్లతో చర్చిలు ఆకర్షణీయంగా ముస్తాబయ్యాయి.చర్చిల పరిసర ప్రాంతాలు వెలుగుల కాంతులతో కళకళలాడుతూ భక్తులను ఆహ్వానిస్తున్నాయి. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, అర్ధరాత్రి ప్రార్థనల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి.పండుగ సందర్భంగా శాంతి, ప్రేమ, సోదరభావం సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. చిన్నారులు, యువత క్రిస్మస్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పట్టణమంతా పండుగ శోభను సంతరించుకుంది.క్రిస్మస్ వేడుకలతో డోన్ పట్టణం ఆనందోత్సాహాలతో నిండిపోయి, ప్రతి చేర్చి పండుగ వాతావరణం నెలకొంది.

# కడప జిల్లా యువ సంచలనం భూపేష్!



**డిసెంబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగుదేశంపార్టీ కష్టకాలంలో జమ్మలమడుగు నియోజకవర్గం యొక్క పగ్గాలు చేపట్టి, వైసిపి అధినేత వైఎస్ జగన్ రాక్షసపాలనను ఎండగడుతూ అతి తక్కువ సమయంలోనే నియోజకవర్గంలోని ప్రజల అభిమానాన్ని చూరగొని, నాయకులను సమన్వయ పరిచి, కార్యకర్తలకు తాను అండగా వున్నాననే ధైర్యం నింపడమే కాకుండా సార్వత్రిక ఎన్నికలకు అందరినీ సమాయుత్తం చేసి కూటమి పొత్తులో భాగంగా జమ్మలమడుగు శాసనసభా నియోజకవర్గాన్ని భారతీయ జనతా పార్టీకి కేటాయించినా నిరాశ చెందకుండా తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కడప పార్లమెంటు స్థానం నుండి పోటీ చేసి ప్రత్యర్థులకు చుక్కలు చూపించడమే కాకుండా జమ్మలమడుగు నియోజకవర్గంలో కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన యువసంచలనం చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. అంచెలంచెలుగా ఎదుగుతూ అతి పిన్నవయసులోనే కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షునిగా, నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా సారథిగా ఎంపికైన శుభసందర్భంగా జమ్మలమడుగులోని ఆయన కార్యాలయం నందు ప్రొద్దుటూరు నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛరే అందించి భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేసి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన యీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాషా, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# గండికోట ప్రైవేట్ లాడ్జిలో యువకుని ఆత్మహత్య




**డిసెంబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఫ మైదుకూరు మండలం లెక్కలవారిపల్లెకు చెందిన యువకుడు గోవర్ధన్ రెడ్డి గండికోటలో ఆత్మహత్య. గోవర్ధన్ రెడ్డి స్వస్థలం మైదుకూరు మండలం లెక్కలవారిపల్లి. తల్లిదండ్రులు మరణించడంతో సోదరి వద్ద ఉంటూ టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. గోవర్ధన్ రెడ్డి కి మరో ఇద్దరు అక్కలున్నారు. వారి వివాహం అయింది. మైదుకూరు మండలం లెక్కల వారి పల్లెలో మృతునికి సంబంధించిన నివాసగృహం కానీ తల్లిదండ్రులుగాని లేరు. ఈ ఆత్మహత్య మీద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మండలం కేంద్రలోని ఎస్సీ కాలనీలో బుట్టా ఫౌండేషన్ మంచినీటి ట్యాంకర్ల ఏర్పాటు




**నందవరం, డిసెంబర్ 24:(ప్రజా జ్యోతి):** నందవరం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.పండుగ రోజుల్లో ప్రజలు అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక మరియు బుట్టా ఫౌండేషన్ అధినేత, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జే.శివారెడ్డి గౌడ్ నేత ృత్వంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి, క్రైస్తవ సోదరీమణులు ఆనందంగా పండుగ జరుపుకునేలా మౌలిక సదుపాయాలు కల్పించారు.మతాలకు అతీతంగా ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని ప్రజాసేవలు చేపట్టే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద ృక్పథానికి ఇది మరో ఉదాహరణగా నిలిచిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

# సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 24** : వెదురు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చెంచులపై ఫారెస్ట్ అధికారులు విధించిన ఆంక్షలు నిజంగా బాధాకరమైనవి. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వారు రెండు రోజులుగా చేస్తున్న నిరసన నేపథ్యంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి వారి ఆవేదనను ఆయన ద ృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ అంశంపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, సంబంధిత ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ సమస్యకు సమగ్ర పరిష్కారం చూపించి, చెంచులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటానని భరోసా ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగింది.

# సోమవారం మాత్రమే అర్జీలు తీసుకొనబడును.తహసిల్దార్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ పామిడి..** ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక. గ్రీవెన్స్. నిర్వహిస్తున్నాం. కావున మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఏసమస్యలు ఉన్నా ఆరోజు మాత్రమే అర్జీలు తీసుకొని రావాలని తహసిల్దార్ షర్మిల విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు వినడానికి అర్జీలు తీసుకోవడానికి ప్రత్యేకంగా ప్రతి సోమవారము తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే ప్రజా పరిష్కార వేదికగా కేటాయించిందని,వాటిని ప్రజలు అనుసరించడం లేదని, ఇతర దినములలో ఎప్పుడు పడితే అప్పుడు అర్జీలు తీసుకొని రావడం కార్యాలయంలోని అధికారుల విధులకు అంతరాయం కలిగిస్తున్నారన్నారు. వారం మంతటా గ్రీవెన్స్ సెల్ అర్జీల పరిష్కారంతోపాటు జిల్లా అధికారుల ఆదేశాల నివేదికలు సమకూర్చడంలో పని భారంతో సతమతమవుతున్నామని, కార్యాలయంలో సిబ్బంది భోజన సమయంలో కూడా అర్జీలతో వచ్చి రభసలు చేయడం భావ్యం కాదన్నారు. వారమంతట అర్జీలు తీసుకొని వస్తుడంతో విధులకు తీరని ఆటంకం కలుగుతావుంది అన్నారు. కావున ఎంతటి సమస్య అయినా కార్యాలయంలో జరుగుతున్న ప్రజా పరిష్కార వేదిక గ్రీవెన్స్ సెల్లో విన్నవించుకోవచ్చు అర్జీలు ఇవ్వాలని ప్రత్యేకంగా మరి మరీ తెలిపారు.

# ప్రొద్దుటూరులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**డిసెంబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల కడప జిల్లా ప్రొద్దుటూరులో నీ నామ ఎరుకలయ్య ఆశ్రమం దగ్గర నుంచి గాంధీ రోడ్డు మీదుగా టీబి రోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జున మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందూ వ్యక్తిపై అల్లరి మూకలు దాడి చేసి హత్య చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. అల్లరిమూకల దాడులతో హిందువులు బంగ్లాదేశ్లో బ్రతకడమే చాలా కష్టంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు దస్తగిరి బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకులు గాడు అప్పల నాయుడు కన్నుమూత

- ప్రగాఢ సానుభూతి తెలిపిన పలు పార్టీల నాయకులు , నాగవంశ వెలోరే కార్పొరేషన్ , సంక్షేమ సంఘం సభ్యులు
- అప్పలనాయుడు హఠాన్మరణం తీరని లోటు
- నాగవంశ సామాజిక వర్గ అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారు
- నాగవంశ సభ్యులందరినీ ఏకతాటిపై నడిపించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది
- దిగ్రారేతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , ఎరుబోతు రమణారావు , అనకాపల్లి విజయలక్ష్మీ , అవనాపు విక్రమ్,విజయ్



**విశాఖపట్నం, ప్రజాజ్యోతి న్యూస్ :**భీమిలి మండలం గాడు వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , జీవీఎంసీ 2 వ వార్డు కార్పొరేటర్ , ఆంధ్రప్రదేశ నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ( 56 ) బుధవారం నాడు గుండెపోటుతో మృతి చెందారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు సీతమ్మధార లోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలిసిన భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు ఆసుపత్రికి చేరుకుని అప్పలనాయుడు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పల నాయుడు మరణం పార్టీకి తీరని లోటని , భీమిలి మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీకి , ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన జీవితం అర్ధాంతరంగా ముగియడం తనను ఎంతో కలిచివేసిందన్నారు. అప్పలనా యుడు మరణవార్త విన్న ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలోరే కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు , డైరెక్టర్, పొందూరు మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ,మాజీ చైర్మన్ అనకాపల్లి విజయలక్ష్మీ లతో పాటు నాగవంశం వెలోరే కార్పొరేషన్ డైరెక్టర్లు ,నాగవంశ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముగ్గు రామారావు , జిల్లా అధ్యక్షులు మద్దు తాత ,విజయనగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు అవనాపు విక్రమ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ్ ,కాళ్ల గౌరీ శంకర్ , మాజీ మున్సిపల్ చైర్మన్ జరజాపు ఈశ్వర రావు , కనకల మురళీ మోహన్ ,విశాఖపట్నం ,విజయనగరం , శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు ,కుల పెద్దలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర నాగవంశ సంక్షేమ సంఘ అధ్యక్షులు బుగత సాంబ శివరావు , ఉపాధ్యక్షులు గరికి లక్ష్మణ రావు , జనరల్ సెక్రటరీ తాలాడ శ్రీనివాస్ , ట్రెజరర్ కర్రి కృష్ణ?రావు , రాయిపిల్లి బాలకృష్ణ? అప్పలనాయుడు మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా చైర్మన్ రమణారావు మాట్లాడుతూ నాగవంశ సామాజిక వర్గ అభివృద్ధికి అప్పలనాయుడు విషయంగా కృషి చేశారన్నారు. ఈ మధ్యకాలంలోనే ఆరు జిల్లాల నాగవంశీయులందరినీ వనభోజన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఒక చోట చేర్చి నాగవంశీయులు ఐక్యతతో సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేసేలా చైతన్య పరిచారన్నారు. ఆయన హఠాన్మరణం సామాజిక వర్గానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

# కర్ణాటకకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ లోకేష్ వెల్లడి..



**కంబదూరు డిసెంబర్: 24(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం లోని చెన్నంపల్లి గ్రామ శివార్ల లో ఉన్న పెన్నా నది పరివాహక ప్రాంతం నుండి కరా?టకకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్నాటక రాష్ట్ర సరిహద్దులో పట్టుకుని సీజ్ చేశామని స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ బుధవారం మీడియాకు తెలిపారు.గతంలో కూడా వీరిపై కేసులు నమోదు చేసి , తహశీల్దార్ వద్ద బైండవర్ చేశామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా తరలించి ,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ,ప్రకృతి సంపదను దోచేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.పట్టుబడిన వ్యక్తే మరోసారి పట్టుబడితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని ఆయన డ్రైవర్లను హెచ్చరించారు.మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే , అక్రమంగా ఇసుకను తరలిస్తే 9490108374 అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేసే ,తక్షణమే తన సిబ్బంది తో కలసి దాడులను చేపడతామని ఆయన చెప్పారు. ప్రకృతి సంపద పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన మండల ప్రజలను కోరారు.ప్రకృతి సంపద అయిన ఇసుకను కాపాడుకుని ,భూగర్భ జలాలను పెంపొందించుకునే ప్రయత్నంలో ప్రతి ఒక రైతు, ప్రతి వ్యక్తి సహకారం ఇవ్వాల్సిన అవసరం చాలా ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

# సుకులమ్మ అవ్వ దేవర కార్యక్రమంలో పాల్గొన్న గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం లోని గుత్తి మండలం లచ్చనపల్లి గ్రామం నందు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు గ్రామస్తుల నిర్వహించిన సుంకులమ్మ అవ్వ ఊరి దేవర కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు వైయస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) పాల్గొన్నారు. ఆయనతోపాటు సర్పంచులు, ఎంపీటీసీ లు, జడ్పిటిసిలు,వైస్సార్సీపీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చుక్కల భూములు పరిష్కారానికే స్పెషల్ డ్రైవ్



పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ

**ప్రజా జ్యోతి శ్రీ సత్యసాయి జిల్లా** :ఓబుళదేవరచెరువు, దీర్ఘకాలికంగా నెలకొన్న చుక్కల భూముల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ గ్రామ సభలో చేపడుతున్నట్లు ఆర్డీఓ సువర? పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని కొండకమర్ల సచివాలయంలో బుధవారం రెవెన్యూ అధికారులు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందరరేగా ఆర్డీఓ సువర? మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సుమారు 170 ఎకరాలు చుక్కల భూముల్లో ఉన్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీలైనంత త్వరగా చుక్కల భూములను పరిష్కారం కాగలవన్నారు. కొండకమర్ల పంచాయతీ పరిధిలో ఇల్లులేని ఎస్సీ, ఎస్టీ వర్గాల పేదలకు అనువైన స్థలాన్ని పరిశీలించి ప్రత్యేక లేఔట్ ను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసుల రెడ్డికి సూచించారు. ఈసమావేశంలో ఎంపిడిఓ శివరాం ప్రసాద్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాసుల రెడ్డి, విఆర్వోఓ గిరిధర్ రెడ్డి, తదితరులు హాజరైయ్యారు.

# తాటి చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



**ఎమ్మిగనూరు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన తెలుగు బత్తలయ్య (44) తాటికాయల కోసం చెట్టు ఎక్కి, ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరి పంట మద్దతు ధరతో కొనుగోలు,రెండు కేంద్రాలు ఏర్పాటు

## చిన్నసింగన పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో - మండల వ్యవసాయ అధికారి అమర్నాధ్ రెడ్డి




**దువ్వూరు, డిసెంబరు 24 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్ లో వరి పంటను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయుటకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. క్వింటా మద్దతు ధర రూ 2389/- రూపాయలు తో కొనుగోలు చేస్తారు. తేమ శాతం 17% ఉండి రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం దగ్గరకెళ్ళి తేమశాతం పరీక్షించుకొని డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో వరి పంట ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తారు. ఎం.ఎర్రబెల్లి,దువ్వూరు గ్రామాల్లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశాము.చిన్న సింగనపల్లె లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలైన మినుము జొన్న మొక్కజొన్న వేరుశనగ నువ్వులు శనగ మరియు ఇతర పంటలను పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు, వేరుశనగ పంటకు జిప్సం వాడాల్సిందిగా ఎకరాకు 200 కేజీలు 35 రోజుల నుంచి 50 రోజులు పంట కాలము లో వేసుకోవాల్సిందిగా సబ్సిడీ పైన 50 కేజీల బస్తా 180 రూపాయలు మాత్రమే మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నదని రైతులో దీన్ని ఉపయోగిం చుకోవాలని తెలియజేశారు. ఉద్యాన సహాయకులు నరసింహ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంటా నరహరి



**గుత్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గంట నరహరి తన స్వగృహం నందు మీడియా సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో గుత్తి మరియు గుం టకల్ మరియు రాష్ట్రంలోనే క్రిస్టియన్ సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం లచ్చానపల్లి గ్రామంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు గ్రామంలోని పెద్దమ్మ సంకులమ్మ అమ్మవారి ని దర్శించుకోనీ విందు చేసి వైసిపి కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నాడు 2029లో జరిగే ఎలక్షన్లలో వైసీపీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగన్ జగన్ అన్నని మరోసారి సీఎం కూర్చిలో నిలబెట్టాలని అందరికీ హితబోధ చేశాడు

# మెడికల్ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో ఎలా వేస్తారు.

## తీవ్రంగా ప్రశ్నించిన జనసేన పార్టీ.



**ముత్తుకూరు ,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** బహిరంగ ప్రదేశాల్లో మెడికల్ వ్యర్థాలు ఎలా వేస్తారని జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు పంటపాలెం కేంద్రంగా ఉన్న గ్రామీణ ప్రాంత వైద్యులను తీవ్రంగా ప్రశ్నించారు. బుధవారం ఆయన జన సైనికులతో కలిసి గ్రామంలోని రోడ్డు వెంబడి ఉన్న మెడికల్ వ్యర్థ పదార్థాలను చూశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. ఇవే కాకుండా కోళ్ళ వ్యర్థాలు కూడా ఇక్కడ పడేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాల కాలుష్యంతో ప్రజలు అల్లాడి పోతుంటే మరోవైపు మెడికల్, మాంసాహార వ్యర్థాలను రోడ్డు వెంబడి వేస్తే ప్రజల ఆరోగ్యం ఏమైపోవాలని ఆయన ప్రశ్నించారు. గ్రామ సచివాలయం అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. వెంటనే అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వాణి భవాని నాయుడు, మండల పార్టీ సీనియర్ నాయకులు రహీం, మహేష్, శ్రీహరి ,సుబ్రహ్మణ్యం ,మల్లి , మనోజ్, జానీ బాయ్,తదితరులు ,పాల్గొన్నారు.

# ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ - మున్సిపల్ చైర్ పర్సన్ ధ్వజం



**డిసెంబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రాత్రి తనకు కమిషనర్ రవిచంద్రారెడ్డి డిసెంబర్ నెల కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన రఫ్ అజెండా తయారైందని సమాచారం తెలుపగా, తాను బుధవారం కార్యాలయంలో చర్చిద్దామని తెలిపానని, ఉదయం, సాయంత్రం కార్యాలయ సమయంలో తాను ఛాంబర్ లో వేచి వున్నా కమిషనర్ రఫ్ అజెండా తో తన ఛాంబర్ కు రాలేదని వివరించారు. అదేవిధంగా గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాము అజెండా లోని అన్ని అంశాలు ఆమోదం తెలిపితే అవి చెల్లవని కమిషనర్ పేర్కొన్నారని తెలిసిందని, వైసిపికి కోరమ్ వుందని కమిషనర్ రవిచంద్రారెడ్డి గుర్తించాలని స్పష్టం చేశారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి టిడిపి వారికి అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలని సూచించారు. కేవలం తాను బిసి మహిళా చైర్ పర్సన్ అనే కారణంతో కమిషనర్ తనకు గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని వాపోయారు.

# ముగిసిన డిజిటల్ మార్కెటింగ్ సర్టిఫికెట్ కోర్స్




**గుంతకల్లు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈరోజు గత వారం రోజులు గా నిర్విరామంగా కొనసాగిన డిజిటల్ మార్కెటింగ్ సర్టిఫికెట్ కోర్స్ బుధవారంతో ముగిసినది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. జ్ఞానేశ్వర్, ప్రిన్సిపాల్, ఆలూర్, మాట్లాడుతూ, కళాశాల విద్యార్థుల అభివృద్ధి కొరకు ఇలాంటి సర్టిఫికెట్ కోర్సుల్ని చేపట్టడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని ఈ అవకాశా న్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పీఎం ఉష నిధుల ద్వారా, ఈ సర్టిఫికెట్ తో పాటు భవిష్యత్తులో మరికొన్ని సర్టిఫికెట్ కోర్సులను అందిస్తామని, విద్యార్థులకు విలువైనటువంటి ఈ కోర్సుల ను అందిస్తున్న కళాశాల విద్యా డైరెక్టర్ వారికి ఈ సందరరేగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందరంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు పీఎం ఉషా కోఆర్డినేటర్ ఏ రవిశంకర్ శర్మ, ఎక్సెల్ ఆర్ ప్రతినిధి సుభాష్ చంద్రబోస్,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ జమీల బిబి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ, వాణిజ్య విభాగాధిపతి డా. రాఘవేంద్ర ప్రసాద్, డి శివశంకర్, పి శ్రీనివాసులు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా వ్యాప్తంగా పెరిగిన చలి తీవ్రత పొద్దెక్కిన తగ్గని చలి!



**డిసెంబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** చలిగాలిలో వాకింగ్ (నడక )ఆరోగ్యానికి మంచిది కాదంటున్న నిపుణులు. ఈ వాతావరణం లో నడక గుండెపై తీవ్రవోత్తిడి తీసుకొచ్చి అనేక సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందంటున్న వైద్యులు. ఈ చలిగాలిలో ఉండే కాలుష్య కారకాలు శ్వాసకోశాలకు కీడు చేస్తాయని, ఎండ వచ్చాక నడకకు వెళ్లడం మేలు నడక కంటే ఇంట్లో కొన్ని వ్యాయామాలు చేసుకోవాలి అంటున్న జిమ్ ట్రైనర్లు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చలిలో బయట తిరగడం అనేక సమస్యలకు దారితీస్తుందంటున్న నిపుణులు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ మాదిగను ఘనంగా సన్మానించిన దళిత ప్రజా సంఘాల జేఏసీ నేతలు

**గుంతకల్లు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత అయిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ కి దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ దళిత ప్రజా సంఘాల ముఖ్య నాయకులు కలసి జాతీయ వార్డు గ్రహీతకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గిలి రమేష్ మాట్లాడుతూ మాదిగ దండోరా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మిత్రుడు కేఎల్ స్వామి దాస్ మాదిగ నాతో పాటు సామాజిక న్యాయం కోసం,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మాదిగ దండోరా ఉద్యమంలో లక్ష్యం కోసం ఏబిసిడి సాధన కోసం నిరంతరం రిలే నిరాహార దీక్షలు రాస్తారోకోలు ధర్నాలు చేసిన వ్యక్తి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే ఎల్ స్వామి దాస్ మాదిగ అంటూ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తు చేసుకున్నా రు. సంచరజాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రాక్షల కుల్లాయప్ప మాట్లాడుతూ సంచారజాతుల హక్కుల కోసం వారి అభివ ృద్ధి కోసం నిరంతరం మాతోపాటు కలిసి సామాజిక న్యాయం కోసం పనిచేసిన వ్యక్తి అంటూ మాట్లాడినారు. రాష్ట్ర కార్యద ర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల్లో పేద ప్రజల




కోసం కలిసి పనిచేసిన వ్యక్తి కేఎల్ స్వామి దాస్ అంటూ, సన్మాన సభలో గుర్తు చేసుకు న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవ ర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి పోగు వీరేష్ మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకు న్నందుకు ముందుగా శుభాకాం క్షలు తెలుపుతూ, అట్టడుగు వర్గాల కోసం మాదిగ జాతి హక్కుల కోసం, వెనుకబడిన కులాల అభివ ృద్ధి కోసం నిరంతరం తన గొంతును వినిపిస్తూ న్యాయపోరాటం చేసిన వ్యక్తి అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ అన్నగారు అని సన్మాన సభలో మాట్లాడ డం జరిగింది. ఈ కార్యక్రమం లో పౌర హక్కుల సంఘం అనంతపురం జిల్లా నాయకు లు వి.ఆదినారాయణ మాట్లా డుతూ ఎన్నో కష్టాలు ఎదుర్కొ ని విద్యార్థి దశ నుండే సామాజి క స్ప ృహ కలిగి సామాజిక న్యాయం కోసం 30 సంవత్సరా లుగా నిరంతరం అణ గారిన కులాల అభివ ృద్ధి కోసం నిరం తరం న్యాయం కోసం ఉద్య మాలు నడిపిన వ్యక్తి నేషనల్ అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జన్నే మస్తా నయ్య, ఎరుకల సంఘం రాష్ట్ర నాయ కులు సాకే నాగరాజు, వైఎస్ఆ ర్సీపీ ఎస్టీ సెల్ గుంతకల్లు టౌన్ అధ్యక్షులు అంజి, వైఎస్ఆర్ పార్టీ గుంతకల్లు టౌన్ ఉపాధ్య క్షులు మోపూరి రాజశేఖర్, సావిత్రిబాయి పూలే సంఘం అధ్యక్షురాలు భారతి, రాము నాయక్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు దాసరి హరిబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు వై టీ చెరువు ఆనంద్, బాబురావు, వంశరాజుల సంఘం జిల్లా నాయకులు ఆంజనేయులు, బాలసంత సంఘం, నాయకులు సురేష్ రామాంజనేయులు, గోసంగి సంఘం టౌన్ అధ్యక్షులు విజయ్ క్రిస్టియన్ యునైటెడ్ ఫోరం నాయకులు డానియల్, టౌన్ నాయకులు దేగల పాడు రామాంజనేయులు తదితరు లు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం.





**గతంలో 2010 సంవత్సరంలో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య క్యాంపు నిర్వహించారు.**

**ఏజెన్సీలో వైద్య మెగా క్యాంపు పెట్టాలని కోరగా జంగారెడ్డిగూడెం వాసవి క్లబ్ సహాయంతో**

**ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిని కోరగా వెంటనే స్పందించి వారు ఇక్కడి రావడం జరిగింది.**

**ఏజెన్సీ గ్రామాలలో పూర్తిస్థాయిలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న.**

**వారి కోసం ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు పోలీస్ శాఖ వారు వెల్లడి.**

**డిసెంబర్..24..(ప్రజాజ్యోతి /పోలవరం (ప్రతినిధి)ఫ** వెలేరు పాడు మండలంలోని రామవరం గ్రామంలో బుధవారం నాడు వెలేరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్ర మం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు మరియు కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేలేరుపాడు ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు అనేక ఇ బ్బందులు పడుతూ ఉంటారు. అదేవిధంగా వారికి ఆరోగ్యం పట్ల కొంత అవగాహన తక్కువ ఉండటం వలన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అనారోగ్య పాలు అవుతూ ఉంటారు.వారి కొరకు ఉచిత మెగా క్యాంపు శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఏజెన్సీలో వైద్య మెగా క్యాంపు పెట్టాలని కోరగా జంగారెడ్డిగూడెం వాసవి క్లబ్ సహాయంతో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిని కోరగా వెంటనే స్పందించి వారు ఇక్కడి రావడం జరిగింది. అనంతరం హాస్పిటల్స్ సిబ్బంది మెగా క్యాంపుకు వచ్చిన రోగులకు అన్ని పరీక్షలు చేసి వారికి ఏమేమి మందులు కావాలో అన్ని అందించడం జరిగినది. అదేవిధంగా మండలంలోని వర్తక సంఘదారులు ఎస్సై నవీన్ కుమార్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. మరియు మండలంలోని వివిధ పార్టీల చెందిన రాజకీయ నాయకులు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం గురించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా క్యాంపును నిర్వహించిన పోలీస్ సిబ్బందికి అభినం దనలు తెలియజేశారు. గతంలో 2010 సంవత్సరంలో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య క్యాంపు నిర్వహించారు. మరల ఇప్పుడు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాంప్రసాద్, మురళి ప్రసాదు, దుర్గాప్రసాద్,సురేషు మహిళా కానిస్టేబులు భవాని, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మండల కన్వీనర్ కాశీం వలి



**నందవరం డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ):** క్రిస్మస్ సందర్భంగా పరాక్రమశాలిటీమ్ (బండారి ప్రకాశం, మీనుగ శేఖర్, సంగటి రంగస్వామి,తలమారి యేసేపు,కులమాల బాలరాజు, బండారి సంజన్న,శావల రవీంద్ర, శావల లావే,బండారి సురేష్) ఆధ్వర్యంలో నందవరం గ్రామం లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ పార్టీ నందవరం మండల అధ్యక్షులు కాశింవలి రావడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని మంచిగా అందరు ఆడాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా టీడీపీ పార్టీ గ్రామ అధ్యక్షులు దేవేళ్ల భీమశేఖర్ మరియు టీడీపీ పార్టీ కనకవీడు పేట సర్పంచ్ ఉదయ్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు వడ్డే గోపాల్, టీడీపీ బూత్ కన్వీనర్ రహిమాన్, మోహన్, గడ్డం వెంకటేష్, చుక్క దుల్లయ్య, గందాలం అజయ్ మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పవన్, వీరేష్,సి. పోతప్ప,నాగేంద్ర, ఉసేని, ప ృథ్వి, సునీల్, కిరణ్,సి.రాజు,కే.పెద్దయ్య, యస్.సజీవ్, బి. ఏసన్న మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.మొదటి బహుమతి(పరాక్రమశాలి టీమ్ )20,016...రెండవ బహుమతి (పరంపోగు సందీప్ కుమార్ )10,016... మూడవ బహుమతి (సాతర్ల భరత్, బిచ్చల లక్కీ,చింపిరి నాగేంద్ర )5,016...కబడ్డీ మ్యాట్ స్పాన్సర్ టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు ఏ. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమానిపేటలో రహదారి సమస్యకు పరిష్కారం

### టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ చొరవతో వివాదానికి తెర



**డోన్ ప్రజా జ్యోతి** పట్టణం చిగురుమానిపేటలోని దారి విషయంలో కొంత కాలంగా నెలకొన్న సమస్యకు చివరకు సానుకూల పరిష్కారం లభించింది. ఆ ప్రాంతంలో టాక్టర్ పోవడానికి సరైన రహదారి లేకపోవడంతో స్థానిక కాలనీవాసులు నిత్యజీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తున్నారు. ముఖ్యంగా వ ృద్ధులు, మహిళలు, పాఠశాల విద్యార్థులు రాకపోకల విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొనాల్సి వచ్చేది.ఈ సమస్యను గమనించిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు టీ ఈ రాఘవేంద్ర గౌడ్ స్వయంగా రంగంలోకి దిగారు. ఇరు వర్గాల ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి, పరస్పర సమన్వయంతో రాజీ కుదిరేలా కీలక పాత్ర పోషించారు. ఆయన చొరవతో దారి విషయంలో ఉన్న వివాదం శాంతియుతంగా పరిష్కారమవడంతో స్థానికులకు ఊరట లభించింది.రహదారి సమస్యకు పరిష్కారం లభించడంతో ఇకపై రాకపోకలు,సులభమవుతాయని, కాలనీలో వాతావరణం మరింత మెరుగుపడుతుందని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు టీ ఈ రాఘవేంద్ర గౌడ్ కు కాలనీవాసులు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాము గౌడ్,వీరాంజనేయులు, భూమా హరి, కుమార్, హిమాంబాషా,నూర్ బాషా,వలి బాషా, అక్బర్, మల్లి, బాషా మరియు కాలనీ వాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట మద్దతు ధరతో కొనుగోలు,మండలంలో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### చిన్నసింగన పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో – మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, డిసెంబరు 24 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్ లో వరి పంటను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయుటకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. క్వింటా మద్దతు ధర రూ 2389/- రూపాయలు తో కొనుగోలు చేస్తారు. తేమ శాతం 17% ఉండి రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం దగ్గరకెళ్ళి తేమశాతం పరీక్షించుకొని డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో వరి పంట ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తారు. ఎం.ఎర్రబెల్లి,దువ్వూరు గ్రామాల్లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశాము.చిన్న సింగనపల్లె లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలైన మినుము జొన్న మొక్కజొన్న వేరుశనగ నువ్వులు శనగ మరియు ఇతర పంటలను పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు, వేరుశనగ పంటకు జిప్సం వాడాల్సిందిగా ఎకరాకు 200 కేజీలు 35 రోజుల నుంచి 50 రోజులు పంట కాలము లో వేసుకోవాల్సిందిగా సబ్సిడీ పైన 50 కేజీల బస్తా 180 రూపాయలు మాత్రమే మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నదని రైతులో దీన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు నరసింహ మరియు రైతులు పాల్గొన్నారు.




# తెలిసే జరుగుతుందా ? తెలియకుండా జరుగుతుందా ?

### బర్లమడుగు అడవిలో బడా దొంగలు

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 24 :** మండలంలోని అమరవరం రేంజ్,వింజరం బీట్ పరిధిలో గల బర్లమడుగులో ఉన్న ఫారెస్ట్ అడవిలో బడా దొంగల కన్ను పడింది.ఫారెస్టు అడవిని చాపకింద నీరులా అక్రమంగా నరికేస్తున్నారు.సొంత సొమ్ము కొంత ఉంటె,దాంట్లో ఫారెస్ట్ సొమ్మును కలిసి దొంగలించుచున్నారా?లేక మొత్తానికే ఫారెస్టు సొమ్ము పై కన్నేస్తున్నారా ?బర్లమడుగులో ఉన్న ఫారెస్టు జామాయిల్ ను దొంగలు నేల కొరిగించారు.పెద్ద పెద్ద జామాయిల్ కర్రలు నరికి రెడీగా ఉన్నాయి.ఇక రేపో మాపో లోడ్ చేసి తరలించమే ఆలస్యం.ఫారెస్ట్ ను అంతా బడా దొంగలు నాశనం చేస్తున్నారంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ సొమ్ముకు అందరూ పెత్తందార్లు అన్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తలచుకుంటే అడవి దొంగలు దొరకరా అంటూ స్థానికులు అంటున్నారు.ఎవరు దొంగ ఎవరు దొర త్వరలో మీ ప్రజా జ్యోతి న్యూస్ లో.

# ప్రైవేటు ఆసుపత్రులలో అధిక ఓపీ ఛార్జీలను అరికట్టాలి

### నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి. డివైఎఫ్ఐ




**బద్వేల్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని, ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో ఓపీ ఫీజు ను అరికట్టాలని %ణ్ఖీ×% జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. బుధవారం నాడు జిల్లా కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు రోగాలు నయం చేసుకోవడానికి ఆసుపత్రులకు వస్తే జనాలను వివిధ రకాల టెస్టులతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని దారుణం ఏంటంటే ఓపీ ఫీజులు 400 నుండి 600 వరకు ఛార్జ్ చేస్తున్నారని అన్నారు. గత్యంతరం లేక ఆసుపత్రులకు వస్తే ఇంత ఫీజుల అని ప్రశ్నించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఈ స్థాయిలో ప్రైవేటు ఆసుపత్రులు నిలువు దోపిడీ చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని అన్నారు. ఆసుపత్రి లోని మందులు షాప్ లో ఫార్మాసిస్టు లు ఉండరని, డయాగ్నస్టిక్ సెంటర్ లతో మాట్లాడుకుని అధిక మొత్తంలో టెస్టులు రాస్తున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు విశ్వనాథ్ నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# వారాహి హైటెక్ బోటు ను ప్రారంభించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి - విజయ నాయక్ దంపతులు.

పేరంటపల్లి విహారయాత్ర చేసేందుకు నూతన టెక్నాలజీతో తయారుచేసిన వారాహి హైటెక్ బోటు.

గోదావరి వొంపులు, ప్రకృతి సొగసులు, పాపికొండలు అందాలు తిలకించేందుకు గోదావరి నదిపై ప్రయాణించే పేరంటపల్లి విహారయాత్ర

ప్రకృతి ప్రేమికులకు ఈ విహారయాత్ర ఎంతో ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందిస్తుందని.

**డిసెంబర్..24..( ప్రజాజ్యోతి/ పోలవరం ప్రతినిధి)** పోచమ్మ గండి నుండి పేరంటపల్లి విహారయాత్ర చేసేందుకు నూతన టెక్నాలజీతో తయారుచేసినవారాహి హైటెక్ బోటు ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, బుధవారం ప్రారంభోత్సవం చేశారు.. గోదావరి వొంపులు, ప్రక ృతి సొగసులు, పాపికొండలు అందాలు తిలకించేందుకు గోదావరి నదిపై ప్రయాణించే పేరంటపల్లి విహారయాత్ర ఎంతో ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అటువంటి అందమైన ప్రయాణం సుంక్షితంగా టూరిస్టులకు అందించాలనే ఉద్దేశంతో నూతన టెక్నాలజీతో భద్రత ప్రమాణాలతో అత్యంత సుందరంగా వారాహి హైటెక్ బోటు తయారు చేయడం జరిగిందని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రేమికులకు ఈ విహార యాత్ర ఎంతో ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందిస్తుందని కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. .ఈ కార్యక్రమంలో శాప్ డైరె క్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, వారహి హైటె క్ బోటు యజమానులు కాకుమళ్ళ. మణికంఠ సతీష్,తోట. శ్రీనివాస్,కామిరెడ్డి. నగేష్, బాబి, జనసేన నా యకులు ఏవి. వెంకటేశ్వర రా వు, కాకి. అయ్యప్ప, కరిబం డి. రాజు, బదిరెడ్డి. రాంబాబు, టీడీపీ నాయకులు పోతరాజు. నరేష్ చౌదరి,కొవ్వాసు.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** ఇటీవల మ ృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ఆమదాలవలస మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఇటీవల రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గళాల రామారావును ఆయన నివాసంలో పరామర్శించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ కోడలు ఇటీవల మ ృతి చెందారు. ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. అదేవిధంగా బూర్జ మండలం కొల్లివలస గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త కొండలరావు భార్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మ ృతి చెందారు. సరుబుజ్జిలి మండలం రాయవలస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తవిటి నాయుడు భార్య ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. ఆయా కుటుంబాలను తమ్మినేని పరామర్శించి మ ృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు పాలకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్ల ప్రతాప్ ఇటీవల మ ృతి చెందడంతో పాలకొండలోని ఆయన నివాసంలో బుధవారం తమ్మినేని ఆ కుటుంబాన్ని పరామర్శించి , కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .తమ్మినేని తో పాటు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అఖిలభారత రెడ్డి సంఘం మీడియా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాతా వెంకట నరసింహారెడ్డి



**బద్వేలు, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** అఖిలభారత రెడ్డి సంఘం వైయస్సార్ జిల్లా మీడియా విభాగం జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ గా కలసపాడు మండలం, కలసపాడు గ్రామా నికి చెందిన కాతా వెంకట నరసింహారెడ్డిని నియమించినట్లు రాష్ట్ర మీడియా విభాగం అధ్యక్షులు విజయవాడకు చెందిన కుర్రే రాజేంద్ర రెడ్డి, అఖిలభారత రెడ్డి సంఘం వ్యవస్థాపకులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకట సుబ్బారెడ్డిలు తెలిపారు వెంకట నరసింహారెడ్డి గత 18 సంవత్సరాలుగా మీడియాలో పనిచేస్తూ ప్రస్తుతం సాక్షి పత్రికలో బద్వేలు నియోజకవర్గ పిసి ఇన్చార్జిగా నిజాయితీగా, సమస్యల పైన వార్తా కథనాలు ధైర్యంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పనిచేస్తునందువలన తన సేవలను గుర్తించి జిల్లా మీడియా విభాగం. వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగిందన్నారు ఈ సందరరేగా వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా మీడియా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లావ్యాప్తంగా అఖిల భారత రెడ్డి సంఘం అభివ ృద్ధికి నా ఛాయా శక్తుల క ృషి చేస్తానని తెలిపారు నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మీడియా విభాగం అధ్యక్షులు రాజేంద్రనాథ్ రెడ్డి, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డికి క ృతజ్ఞతలు తెలియజేశారు.

# వైఎస్ఆర్ కాలనీలో పర్యటించిన కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి

"సానిటేషన్‌పై ప్రత్యేక ద ృష్టి--ప్రజల సమస్యలపై స్పందన"



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 24 ..**కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న ఉదయం 2వ డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీని సందర్శించారు. ఈ సందరరేగా కాలనీలో నివసిస్తున్న ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా సానిటేషన్ అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించిన కమిషనర్, కాలనీలో రోజూ శుభ్రపరిచే పనులు సక్రమంగా జరుగుతున్నాయా, ప్రతిరోజూ సి ఎల్ ఎ పి ఆటో ద్వారా చెత్త సేకరణ జరుగుతోందా అనే అంశాలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు.ప్రజలు తెలిపిన సమస్యలకు సానుకూలంగా స్పందించిన ఆయన, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత మునిసిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 14వ డివిజన్ పరిధిలోని ఆర్ట్స్ కాలేజీ సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని ఇస్కాన్ మిడ్‌డే మీల్ కిచెన్‌ను కమిషనర్ సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను జిల్లా కలెక్టర్‌కు తెలియజేసి, స్పందిస్తామని కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.



రెండు బైకులు ఢీ కొనడంతో అక్కడికక్కడే ఒకరు మృతి.

**కళ్యాణదుర్గం : డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన తలారి బొజ్జన్న (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.బెలుగుప్ప మండలం ఎర్రగుడిలో జాతర సందర్భంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బొజ్జన్న,ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో ముదిగల్లు గ్రామానికి చెందిన మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా,చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.బెలుగుప్ప మండలం వెంకటాద్రిపల్లి వద్ద జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య వరలక్ష్మి,కుమారుడు ఉన్నారు.గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# జాతీయ రహదారులపై భద్రతే లక్ష్యం

ఎస్పీ ఉమామహేశ్వర్

ఎన్.హెచ్ --216పై బ్లాక్ స్పాట్ల పరిశీలన

రోడ్డు భద్రతకు 9 ప్రత్యేక స్క్వాడ్లు ఏర్పాటు




**బాపట్ల డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ...** జాతీయ రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా పరిధిలోని జాతీయ రహదారి--216పై తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లు, యాక్సిడెంట్ ప్రోన్ ప్రాంతాలను బుధవారం ఆయన స్వయంగా పరిశీలించారు. బాపట్ల రూరల్ పరిధిలోని హోలీ క్రాస్ హై స్కూల్, హైజర్‌పేట, కర్లపాలెం పరిధిలో సతీష్ ఫుడ్ పార్క్, చందోలు పరిధిలో రెడ్డిపాలెం సెంటర్, చెరుకుపల్లి పరిధిలో ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్, అంబేద్కర్ సెంటర్, భట్టిప్రోలు పరిధిలో వేమవరం, ఓలేరు జంక్షన్‌ల వద్ద ప్రమాదాలకు గల కారణాలను ఎస్పీ పరిశీలించారు. అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, వాటిని దూరం నుంచే గుర్తించేలా తెలుపు గీతలు వేయాలని సూచించారు. స్కూల్ జోన్లు, పాదచారి దాటే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్ లైన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సమర్థంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. వాహన వేగం నియంత్రణకు రేడియం డ్రమ్ములు, స్టాప్ బోర్డులు, ఎల్లో బ్లింకింగ్ లైట్లు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓలేరు జంక్షన్ వద్ద అప్రోచ్ రోడ్ల ఎత్తు పెంపుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సూచనల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామని చెప్పారు. జిల్లాలో ఎన్ హెచ్ --16, ఎన్ హెచ్ --216, ఎన్, ఏ,ఎం హైవేలపై సుమారు 183 కిలోమీటర్ల మేర రహదారులు ఉండగా, అక్కడే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ మూడు హైవేలపై 9 రోడ్ సేఫ్టీ స్క్వాడ్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రతి స్క్వాడ్‌లో పోలీస్, హైవే, రవాణా శాఖ, టోల్ ప్లాజా సిబ్బంది ఉంటారని, వీరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రమాద స్థలాలకు చేరుకొని సహాయక చర్యలు చేపడతారని చెప్పారు. అతివేగం, హెల్మెట్ లేకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోందని పేర్కొన్నారు.ఇటీవల కర్నూలు ఘటన తర్వాత ప్రైవేట్ బస్సులు, భారీ వాహనాలపై రాత్రి తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఏ. శ్రీనివాసరావు, సంబంధిత సీఐలు, ఎస్ఐలు, ఎన్, హెచ్, ఎ, ఐ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కడప నగరంలో 49వ, 3వ డివిజన్లలో కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి పర్యటన




**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 24 ఫ** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న మధ్యాహ్నం 49వ డివిజన్ పరిధిలోని శాటిలైట్ టౌన్‌షిప్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల అధికారులు కమిషనర్ తో కలిసి పాల్గొన్నారు.సందర్శన సందరరేగా శాటిలైట్ టౌన్‌షిప్‌లోని డ్రెయినేజీ వ్యవస్థ, వీధి రహదారుల దుస్థితిని కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ చేపట్టనున్న డ్రెయినేజీ పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు. స్థానిక ప్రజలు తెలియజేసిన సమస్యలను గమనించిన కమిషనర్, వాటికి తగిన పరిష్కార చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం కమిషనర్ 3వ డివిజన్ పరిధిలోని వికలాంగుల కాలనీని సందర్శించి, అక్కడ ఉన్న డ్రెయినేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సమస్యలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన

# దిగువపాలెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బద్వేల్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని దిగువ పాలెం గ్రామంలో చర్చి ఫాదర్ గొల్లపల్లి చిన్నప్ప ఆధ్వర్యంలో బుధవారం నాడు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు క్రిస్మస్ పండుగ సందర్భంగా మరియమాతను ఊరేగింపుగా రాజు గారి వీధి మీదుగా అంతోని చర్చి వరకు ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బద్వేల్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** ... బద్వేల్ నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రూ. 19,64,872/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గంలోని పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని, ఈ నిధి ఎంతోమందికి భరోసానిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. బద్వేల్ టౌన్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళ్రెడ్డి, టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి హై స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**తాళ్లపూడి, డిసెంబర్ 24 ,ప్రజాజ్యోతి న్యూస్** ...కొవ్వూరు మండలం ధర్మవరం స్వరభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకుని డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ పేరిచర్ల రామక ృష? రాజు క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరిచర్ల పద్మ, మరియు స్కూల్ ఇంచార్జ్ లు సత్తిరాజు, కీర్తి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి

# బ్రాహ్మ శ్రీ చాగంటితో విద్యా ముఖాముఖి

- వేల మంది విద్యార్థులతో సభా ప్రాంగణం
- ప్రేరణాత్మక దివ్య వచనాలతో విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపిన చాగంటి
- ధర్మబద్ధమైన ఆలోచనలతో కూడిన విద్యయే విద్యార్థి జీవితానికి నిజమైన పునాది : చాగంటి
- నిత్య జీవితంలో ఎదుర్కొనే సందిగ్ధాలను ధర్మబద్ధంగా పరిష్కరించుకోవాలి : ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు





**రణస్థలం, ప్రజాజ్యోతి న్యూస్ :** జీవన విలువలు, నైతికత, సంస్కారం, ధర్మబద్ధమైన ఆలోచనలతో కూడిన విద్యయే విద్యార్థి జీవితానికి నిజమైన పునాది అని నిరూపించేలా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని ఎన్. ఈ. ఆర్.స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ ఒక సాక్షిగా నిలిచింది. ఉత్తరాంధ్ర లో ఒక చరిత్రాత్మక విద్యా సంకల్పం నకు వేదికగా నిలిచింది.విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే ఉన్నత సంకల్పంతో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా ముఖాముఖి కార్యక్రమం మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో 25 వేల మంది తో దిగ్విజయంగా, దేవ యజ్ఞం గా సాగింది.ఈ మహత్తర కార్యక్రమం లో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విద్యార్థుల హృదయాలను తాకేలా, వారి జీవితాలకు దారి చూపేలా స్ఫూర్తిదాయకమైన ప్రవచనాలను అందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధర్మనిష'ను నాటేలా అమృత వాక్యాలను అందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విలువలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావుని చాగంటి కోటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఇటు వంటి నాయకులు సమాజానికి మార్గ నిర్దేశకులుగా నిలవడం శుభ పరిణామం అన్నారు. ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదుర్కొనే సందిగ్ధాలను ధర్మబద్ధంగా పరిష్కరించుకోవాలని బోధిస్తూ.. మనల్ని మేల్కొలిపి, మన ఆలోచనలకు దిశనిచ్చే అసాధారణ శక్తిగా నిలిచిన బ్రాహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరరావు లాంటి మహనీయులు మన ముందు ఉండడం మనందరి అదృష్టం అన్నారు. ఎన్.ఈ. ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ నడుకుదిటి తేజ సారథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల సమన్వయంతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.ఈ కార్యక్రమం లో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ పాల్గొన్నారు.

# విద్యార్థులకు హక్కులు అలాగే రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తున్న కడప జిల్లా పోలీసులు



**డిసెంబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ..ప్రతి విద్యార్థి తమకు ఉన్న హక్కులు, రక్షణ చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి -- కడప తాలూకా ఎస్.ఐ తులసి నాగ ప్రసాద్. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడపలోని బాలాజీ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, సైబర్ మోసాలు, రహదారి భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న సంఘటనలను గమనిస్తూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచనలిచ్చారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, అవసరమైనప్పుడు పోలీసుల సహాయం ఎలా పొందాలో వివరించారు మొబైల్ ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, మాయ మాటలు, ప్రలోభాలకు లోనుకావద్దని హెచ్చరిక చేశారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, కుటుంబానికి, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, సామాజిక జీవితాలపై పడే ప్రభావాలపై వివరించారు. మహిళా భద్రతపై అవగాహన పెంపొందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ నేరాలకు 1930 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి టీం, వారి విధులు, సేవలపై విద్యార్థులకు వివరించారు.

# మినర్వాలో ఘనంగా పవిత్ర క్రిస్మస్ పండుగలు.

క్రిస్మస్ పర్వదిన సందర్భంగా దేవుని కుమారుడైన జీసస్ జన్మదినోత్సవాలు పవిత్ర క్రిస్మస్ పండుగలకు ఘనంగా జరుపుకున్నారు




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు ...** మినర్వా విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం, యాజమాన్యం, బోధనేతర సిబ్బంది సామూహికంగా మినర్వా విద్యాసంస్థల నిలయమందు దివ్యమైన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి. మినర్వా ప్రీ ప్రైమరీ చిన్నారులు జింగల్ బెల్స్ అంటూ చాలా చక్కగా డాన్స్ చేసినారు ఈనాడు సభ కార్యక్రమం ముఖ్య అతిథి మరియు మినర్వా జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు డీన్ అయిన శ్రీ జోషి ప్రసంగిస్తూ ఆనాడు ఏసుక్రీస్తు ప్రేమ కరుణాక్షమా వంటి సద్గుణాలను ఆచరణ ద్వారా ప్రపంచానికి ఏ విధంగా బోధించినది వివరించి క్రిస్మస్ కేకును కట్ చేసి కొవ్వొత్తులను వెలిగించారు. పవిత్రతను భక్తి భావమును ప్రసూటిస్తూ క్రైస్తవ భక్తి గీతాలు ఆలాపించి, జీసస్ కు ప్రణతులు అర్పించిన శ్రీమతి శాలిని మరియు రత్నం మరియు సభా వేదికను క్రీస్తు జనన సందరాన్నీ గుర్తు చేసే విధంగా ఒక వైపున మేరీ మాత తండ్రి జోసెఫ్ తొట్టిలో పవళించిన దివ్య శిశువు ల ప్రతిమలు మరొకవైపున నక్షత్రం వెలుగు ననసరిస్తూ వచ్చి జీసస్ ను దర్శించుకున్న ముగ్గురు జ్ఞానులు ప్రతిమలతో వివిధ అలంకారములతో సౌభాయమానంగా తీర్చిదిద్ది అలంకరించారు చివరిగా శాంతా క్లాజ్ వేషధారణతో అందరి వద్దకు వెళ్లి బహుమతులు చాక్లెట్లుపంచి పెట్టినాడు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని మహేశ్వరి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ హరిబాబు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ , రాజీవ్, బిందు, శిరీష, చిన్నారి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీవేద పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం జిల్లా పొందూరు మండల కేంద్రంలో గల శ్రీవేద పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా శాంతక్లాస్ వేషధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ బోడ బాబురావు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదిన విశిష్టతను వివరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ నల్లా రామక ృష? మాట్లాడుతూ ఇతరుల పట్ల ప్రేమతో మెలగాలని సూచించారు. పాఠశాల కరెస్పాండెంట్ బోడ సునీత మాట్లాడుతూ చదువుతో పాటు సామాజిక అధ్యాత్మిక అంశాలు, పార్వదినాల విశిష్టతను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు

# బాపట్ల ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**బాపట్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ...** బాపట్ల ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఆర్డీఓ గ్లోరియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందరరేగా ఆర్డీఓ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, మన్నించే గుణం, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమాభిమానాలతో మెలిగి, సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. క్రిస్మస్ పండుగ ఉద్యోగులు, సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యాలయాన్ని క్రిస్మస్ అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరిపారు. వేడుకలు సంతోషభరిత వాతావరణంలో ముగిశాయి.

# లబ్దిదారులకు ఎల్.ఓ.సీల అందచేసిన ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:( డిసెంబర్ 24, ప్రజా జ్యోతి రిపోర్టర్, జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎల్.ఓ.సీల రూపంలో బుధవారం అందజేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో అనారోగ్య బాధితులకు లెటర్ ఆఫ్ క్రెడిట్ లను అందజేశారు. మైలవరం పట్టణానికి చెందిన నల్లబోతుల శేషుకు రూ.1.21 లక్షలు, కొండపల్లికి చెందిన గర్నేపూడి దుర్గారావుకు రూ.70 వేల విలువైన ఎల్.ఓ.సిలు తాజాగా మంజూరయ్యాయి. వారు తక్షణమే తగు వైద్య సేవలు, శస్త్రచికిత్సలు పొంది ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అంటున్న ఫారెస్ట్ ఆఫీసర్ కుమార్ రాజా






**ఉదయగిరి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్) ...** బిజ్జంపల్లి గ్రామ వాసి నాయబ్ ఉదయగిరి పట్టణంలో టైలర్ షాపును నిర్వహిస్తూ పనులు ముగించుకొని రాత్రి 7:30 గంటల సమయంలో తన బంధువుతో కలిసి తిరిగి స్వగ్రామానికి పయనమైన సమయంలో ఘాట్ రోడ్డుపై కనుమ బావి మలుపు వద్ద తమ మోటార్ బైకుకు 5 మీటర్ల దూరంలో రోడ్డుకు అడ్డంగా పెద్దపులి పడుకొని ఉన్నదని తమను చూస్తానే లేచి తలను విదిలించి మెల్లగా అడవిలోకి జారుకుందని తెలిపారు. దానిని కళ్ళారా చాలా దగ్గరగా చూసామని అది కచ్చితంగా పెద్దపులి అని నిర్ధారణగా చెప్పారు. దాని ఎత్తు మూడున్నర అడుగులు పొడవు నాలుగడుగులు పైగా ఉందని తెలిపారు.పులిని చూసిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి అటువైపు ప్రయాణం చేసేవారిని అప్రమత్తం చేశామని తెలియజేశారు. ఈ ఘటనపై ఉదయగిరి ఫారెస్ట్ రేంజర్ రేంజర్ కుమార్ రాజాని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ షేక్ నాయబ్ తెలిపిన వివరాల మేరకు నేను మా సిబ్బంది వెళ్లి అక్కడ పరిశీలన చేసామని అక్కడ ఉన్న కాళ్ళ ముద్రలు పరిశీలిస్తున్నాము అనన్నారు ఆ కాళిబుద్రులు పెద్ద పులివె అని కచ్చితంగా నిర్ధారించడానికి వీలుపడలేదు అవి చిరుత పులి అడుగుల పెద్దపులి అడుగుల అని చెప్పడానికి వీలు పడుతున్నారు కారణం కాలి ముద్దులు స్పష్టంగా కనిపించడం లేదని ఇంకా ఆ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి ఇంకా కాలి ముద్రలు సేకరించిన తరువాతే నిర్ధారణ చేస్తామని ఆయన అన్నారు ఏది ఏమైనా పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక్కరు ఇద్దరు మార్గములో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని మేము త్వరలోనే పెద్దపులి సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు చేపడతామని ఆయన అన్నారు ఆయనతో కూడా తమ సిబ్బంది యఫ్ డీఓ ఓం ప్రకాష్ యఫ్ డీఓ రసూల్ ఏ డి ఓ వెంకటేశ్వర్లు వెళ్ళామని ఆయన తెలియజేశారు.

# క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమనులకు స్వీట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి కార్యకర్తలు



**దుత్తలూరు డిసెంబర్ 24 ప్రజా జ్యోతి ప్రతినిధి డి ప్రసాద్** ...దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం గ్రామంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు, దుత్తలూరు మండల కన్వీనర్ ఉండేల గురవారెడ్డి సూచనల మేరకు క్రిస్టమస్ పండుగ సందరరేగా బ్రహ్మేశ్వరం గ్రామంలోని క్రిస్టియన్ సోదరీ, సోదరులకు స్వీట్స్ అందచేసి, వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు చేజర్ల పెంచలరెడ్డి, బూత్ కన్వీనర్ సూరే వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ మారెళ్ళ మల్లిఖార్జున, టెక్నికల్ కోఆర్డినేటర్ ఒంటేరు చంద్రారెడ్డి, మండల బి సి సెల్ ఉపాధ్యక్షులు డి మాల్యాద్రి, నీటి సంఘం అధ్యక్షుడు మారెళ్ళ వెంకటయ్య, గ్రామ తెలుగుయువత అధ్యక్షులు గువ్వల ప్రసాద్,మాజీ సర్పంచ్ ఈసా రమణయ్య, గ్రామ బి సి కమిటీ అధ్యక్షులు గోళ్ల రామక ృష?, సీనియర్ నాయకులు నీలం మాల్యాద్రి, బి సి నాయకులు గోగుల వెంగయ్య, తాళ్ళ ఎరుకలయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి మరియు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ



**డోన్ ప్రజా జ్యోతి ....** డోన్ పట్టణం నందు బెతనీయ మినిస్ట్రీస్ వారి సహకారంతో స్థానిక క్రైస్తవ గ్రంథాలయము నందు మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమృత సర్ పంజాబ్ నుండి గోన ఆశీర్వాదం ఆర్మీ తమ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ సభ్యులు ఆదం, ప్రవీణ్ కుమార్, వందనం, పవన్ కుమార్, జోయల్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, డిసెంబర్ 24 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సేవాతత్పరత, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా జీవించాలని, అందరం కలిసి మెలిసి ఐక్యత చాటుకుంటూ సమాజంలో సూర్తివంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. జిల్లా ప్రజలందరిపై ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఈ సందరరేగా ఆకాంక్షించారు.

### క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు.

జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, క్షమాపణ, దయ, శాంతి, సహనం వంటి సద్గుణాలతో ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

# టీడీపీ జిల్లా కార్యదర్శిగా సీపాన శ్రీరంగ నాయకులు

## – హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన మండల నేతలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామానికి చెందిన సీపాన శ్రీరంగ నాయకులను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన గతంలో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా విధులు నిర్వహించేవారు. ఇటీవల పార్టీ అధిష్టానం చేపట్టిన నూతన నియామకాలలో ఇతన్ని పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా సీపాన శ్రీరంగ నాయకులు మాట్లాడుతూ తనకు ఈ పదవి కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేసి , స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ గెలుపే ధ్యేయంగా పోరాడుతానన్నారు. ఈయన పదవి పట్ల టీడీపీ మండల నేతలు , గోకర్ణపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు విన్నకోట సురేష్ శుభాకాంక్షలు



**బాపట్ల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** క్రిస్మస్ పండుగ సందర్భంగా అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ బాపట్ల జిల్లా క్రైస్తవ సోదరసోదరీమణులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సేవా భావమే నేటి సమాజానికి అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే అఖండ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో త్వరలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి, పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేస్తామని తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడుతూ బాపట్ల అభివృద్ధికి అందరం కలిసి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం



**నెల్లూరు, డిసెంబర్ 24 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కరుణామయుడు, లోక రక్షకుడు ఏసుప్రభువు జన్మించిన పర్వదినం క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, దయ, ప్రేమ, ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని మంత్రి పిలుపునిచ్చారు. క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతీస్తుందని, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ ఏసుప్రభు కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

### మానవాళిని సన్మార్గంలో నడిపించిన క్రీస్తు బోధనలు

రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ రాష్ట్ర మరియు జిల్లా ప్రజలకురాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. 'దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నామని. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారని. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు ఉన్నాయన్నారు... ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ

## శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ గారు



నెల్లూరు జిల్లా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందరరేగా రంగనాయకులపేటలో కొలువై ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లుపై మంత్రి నారాయణ ఆధ్వర్యంలో బుధవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందరరేగా వేలాదిగా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేయవల సిందిగా అధికారులకు సూచించారు. ఏకాదశి తర్వాత పదిరోజుల పాటు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని, ఏకాదశి రోజు 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. 493 మంది పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేవాలయ ఆవరణను అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించవలసిందిగా, దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలసిందిగాను, అలాగే క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా మున్సిపల్ అధికారులను కోరారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దేవాలయం ఎదురు రోడ్డులో వాహనాల నియంత్రణకు, అలాగే క్రౌడ్ మేనేజ్మెంట్ కు తగినంత పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ఇతర సేవలకు అవకాశముంటే మహిళా పోలీసులను నియమించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిందిగా కోరారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతృప్తికర సేవలు అందించాలన్నారు. అలాగే వయోవృద్ధులు, చంటి పిల్లలు తదితరులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు.

### భక్తులకు అందుబాటులో దర్శన టికెట్లు

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం రూ.50/- కాగా, శీఘ్ర దర్శనం రూ.200/-గా నిర?యించినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. తేది.26.12.2025 నుండి 30.12.2025 వరకు రూ.200/- దర్శన టిక్కెట్లు దేవాదాయ శాఖ అధికారిక వెబ్సైట్ %ఃఃఃఃఖజ్ఞవఎజూశ్రీవం.శీతీస్త్ర% లేదా ఏపీ టెంపుల్స్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని, తేది .28.12.2025 నుండి దేవస్థాన టిక్కెట్ కౌంటర్ వద్ద కూడా టిక్కెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ సమీక్షలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోవూరు జనార్దన్ రెడ్డి, నగర కమిషనర్ నందన్ , ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ , ఆర్డీవో అనూష, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# మహిళా భద్రతా,శక్తి యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం.

## బాల్య వివాహాలు సమస్యపై దృష్టి పెట్టాలి..డిఎస్పీ రవిబాబు.


## మహిళలపై అసభ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు...సీఐ.గణేష్.






**కళ్యాణదుర్గం : డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. ...** నేడు కళ్యాణదుర్గం డీఎస్పీ ఆఫీస్ నందు డీఎస్పీ రవిబాబు గ్రామ,వార్డు సంరక్షణ కార్యదర్శిలకు మహిళ భద్రత,శక్తి యాప్ వినియోగం గురించి గ్రామాలు,వార్డులలో గల మహిళలకు మరింత అవగాహన కల్పించి వారికి సూచించాలని.అలాగే మహిళకు సంబంధించిన వరకట్న,బాల్య వివాహాలకు సంబంధించిన సమస్యలు మీద దృష్టిపెట్టి వాటి సాధన దిశగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవిబాబు మాట్లాడుతూ, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం గానీ వారి పైన అగాయిత్యానికి అత్యాచారానికి పాల్పడ్డటం కానీ,మహిళలపై ఇటువంటి మానసికంగా వాళ్ళని ఇబ్బంది పెట్టడం వంటి విషయంలో వాటి పైన చర్యలు తీసుకుంటున్నారా లేదా మరియు మహిళ భద్రతపై గ్రామాలలో,వార్డులలో మహిళలకు అవగాహన కల్పిస్తున్నారా లేదనే అంశంలో పై మరింత శ్రద్ధ చూపాలని,అదే విధంగా గ్రామాల్లో మహిళలకు ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టే సంఘటనలు ఎంత వరకో జగుతున్నాయి. మహిళలపై హింసలకు అరికట్టేందుకు బలమైన చట్టాలు అమలోను ఉన్నాయని,సహాయ వ్యవస్థలు మహిళా కేంద్రాలు వేధింపులకు,హింసలకు గురైన మహిళకు అండగా నిలుస్తాయని.మహిళలకు భద్రతా యాప్ లు కూడా అందుబాటులో ఉన్నాయని.దీనిని అరికట్టడానికి పంచాయతీకి అందుబాటులో ఉన్న మహిళా పోలీస్ వారికి తెలియ పరిచిన వెంటనే వారు పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని అందిస్తారు.సమాచారం అందిన వెంటనే మహిళలపై జరిగే వరకట్న వేదనలు,మానసికంగా ఇబ్బంది పెట్టిన వారికి ఏ ఒక్కరికైన కూడా చర్యలు తప్పవని వారు తెలిపారు.మరియు రూరల్ సీఐ.గణేష్,పట్టణ సీఐ.హరినాథ్ వీరు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళా భద్రత,శక్తి యాప్ వినియోగంపై గ్రామాలలో మరియు వార్డులలో గల మహిళలకు మరింత అవగాహన కల్పించేందుకు గ్రామాలలో పర్యటించి వారి సమస్యలు కనుక్కొని,వాటిని పరీక్షించాలని పేర్కొన్నారు.అంతేకాక సమాజంలో బాల్య వివాహాలు అరికట్టాలని,గ్రామంలో చదువుతున్న బాలికలకు తెలియని వయస్సులో 18 ఏళ్లు కూడా అవ్వకుండానే వారికి బాల్య వివాహాలు చట్ట రీత్యా చర్యలు తప్పవని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించండి అంటూ,ప్రతి సమస్య మీద దృష్టిపెట్టి వాటి సాధన దిశగా కృషి చేయాలని ఈ సందరరేగా తెలియజేశారు.పట్టణ సిఐ హరినాథ్,రూరల్ స్టేషన్ సీఐ గణేష్, పోలీసు సిబ్బంది,గ్రామ వార్డ్ మహిళ సంరక్షణ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు






**డిసెంబర్ 24 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** తమ హక్కులపై వినియోగదారులకు అవగాహన అవసరం. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా పొందాలి.ప్రశ్నించడంతోనే అధిక ధరలు, కల్తీ ఆహారాలు, తూకాల్లో మోసాలకు చెక్. సేవల్లో లోపం జరిగితే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలి.జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుజిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సునేటి ఆధునిక, సాంకేతిక యుగంలో వినియోగదారులకు తమ హక్కుల గురించి అవగాహన ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవానికి "డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం" అనే ఇతివృత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రోజు రోజుకి పెరుగుతున్న డిజిటల్ కొనుగోళ్ల లో వినియోగదారులు మోసపోకుండా ఉండటమే కాకుండా తమ హక్కుల గురించి గుర్తెరగాలన్నారు. అధిక ధరలు, నాణ్యత, కల్తీలు, వస్తు సేవల్లో లోపం మొదలైన అంశాలను వినియోగదారులందరూ ప్రశ్నిస్తేనే ఇలాంటివి తిరిగి జరగకుండే ఉండే అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారులకు సేవాలోపం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చుననే అవగాహన ముఖ్యమన్నారు. ఒక్క రూపాయి నుంచి ఎంత పెద్దమొత్తంలో కొనుగోలుచేసినా బిల్లులు తప్పనిసరిగా పొందాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నప్పటికీ, సమాజంలో సరైన అవగాహన తోనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. డిజిటల్ విధానంలో ఈ-జాగృతి పోర్టల్లో వినియోగదారులు తమకు జరిగిన సేవాలోపాన్ని నమోదుచేసి న్యాయసహాయం సులభంగా పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్, అధికారులు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. అనంతరం వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ లీలారాణి, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులు ప్రశాంతి, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, తునికలు కొలతలు శాఖ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, ఆర్టివో బషీర్, డిఎంఅండ్సివి సుజాత, ఎఎసివోలు సి. లక్ష్మీ నారాయణరెడ్డి, ఐ.పుల్లయ్య, డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమణారెడ్డి, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జి.కొండూరు మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు..!!

## జి.కొండూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు..!!

## కార్యదర్శి లంక నాగేశ్వరరావు...!!!





**జి.కొండూరు:( డిసెంబర్ 24, ప్రజా జ్యోతి రిపోర్టర్, జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు అలాగే కార్యదర్శి లంక నాగేశ్వరరావు మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత ఆదేశాల మెరుకు క్రిస్మస్ ను పురస్కరించుకొని మైలవరం నియోజకవర్గం అలాగే జి.కొం దూరు మండలంలోని క్రిస్టియన్ సోదరీ-సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....యేసు క్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా ఆనంద కాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాల్లో మంరిత ప్రగతి సాధించాలని వారు ఆకాంక్షించారు.

# శాంతిని పంచిన యేసు క్రీస్తును ఎందుకు శిలువ వేయాల్సి వచ్చింది..!!!

**జి.కొండూరు:( డిసెంబర్ 24, ప్రజా జ్యోతి బ్యూరో జి.కొండూరు):** డిసెంబర్ నెల వచ్చిందంటే చాలు. .చలిగాలులతో పాటు క్రిస్మస్ పండుగ సందడి కూడా ప్రపంచవ్యాప్తంగా మొదలవుతుంది. వీధులన్నీ నక్షత్రాల వెలుగులతో మెరిసిపోతుంటే, చర్చిలలో క్రీస్తు గీతాలు మార్మోగుతుంటాయి. ఈ పండుగ కేవలం వేడుక మాత్రమే కాదు, దాదాపు రెండు వేల ఏళ్ల క్రితం జరిగిన ఒక చారిత్రక ఘట్టానికి గుర్తు. అదే యేసు క్రీస్తు జననం, క్రైస్తవ మత ఆవిర్భావం.అసలు క్రిస్మస్ ఎలా మొదలైంది?.......శాంతిని బోధించిన యేసుక్రీస్తును ఎందుకు సిలువ వేయాల్సి వచ్చింది......!!!!







**!!యూదు మతం, యేసు ప్రస్థానం..!!**

చరిత్రకారుల ప్రకారం యేసు యూదు కుటుంబంలోనే జన్మించారు. పుట్టుకతోనే ఆయన దైవిక లక్షణాలు కలిగిన వ్యక్తిగా భావించబడ్డారు. ఆ కాలంలో యూదు మత ఆచారాలు చాలా కఠినంగా ఉండేవి. యేసు ప్రారంభంలో యూదు సిద్ధాంతాలను గౌరవించినప్పటికీ రానురాను ఆ మతంలో పేరుకుపోయిన వివక్ష, మూఢనమ్మకాలను ప్రశ్నించడం మొదలుపెట్టారు.క్రీస్తుశకం 30–33 ప్రాంతంలో జెరూసలేం కేంద్రంగా ఆయన బోధనలు ప్రజలను ఆకర్షించాయి. పేదలు, అణగారిన వర్గాల పట్ల చూపిస్తున్న వివక్షను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది యూదు మత పెద్దలకు మింగుడు పడలేదని చరిత్ర చెబుతుంది.

**!!...తిరుగుబాటు...!!!**యేసు జీవితంలో కీలక మలుపు జెరూసలేం ఆలయంలో జరిగింది. పవిత్రమైన దేవుని ఆలయాన్ని వ్యాపారులు, పశువుల కాపరులు తమ అడ్డాగా మార్చుకోవడం చూసి యేసు ఆగ్రహించారు. నా తండ్రి ఇంటిని వ్యాపార కేంద్రంగా మారుస్తారా? అంటూ వారిని ఎదిరించారు. ఈ చర్యతో ఆయన ప్రజలలో కొందరి మద్దతు పొందగా, యూదు మత పెద్దలు మాత్రం ఆయనను తమ అధికారానికి ముప్పుగా భావించారు.

**!...కుట్ర...!!**యేసుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక 21 మందితో కూడిన యూదు మత పెద్దల కౌన్సిల్ ఆయనపై కుట్ర పన్నింది. ఆయనను మతద్రోహిగా, దైవదూషణ చేస్తున్న వ్యక్తిగా చిత్రీకరించి మరణశిక్ష విధించాలని నిర్ణయించారు. అయితే ఆ సమయంలో అధికారం రోమన్ చక్రవర్తుల చేతిలో ఉండేది.దీంతో యేసును.. రోమన్ రాజు హెరోడ్ అంతిపా, గవర్నర్ పిలాతు ముందు హాజరుపరిచారు. నువ్వు యూదుల రాజువా? అని పిలాతు ప్రశ్నించినప్పుడు.. నేను సత్యానికి సాక్షిగా ఉన్న నాయకుడిని అని యేసు బదులిచ్చారు. పిలాతు విచారణలో యేసు ఏ తప్పూ చేయలేదని భావించినా, బయట గుమిగూడిన యూదుల మూక ఆయనను శిలువ వేయాల్సిందేనని పట్టుబట్టింది. మత పెద్దల ఒత్తిడికి తలొగ్గిన పిలాతు చివరకు శిక్షను ఖరారు చేశారు.

**!!...శిలువ, అనంతర పరిణామాలు..!!!**

ప్రజల డిమాండ్ మేరకు యేసును, ఆయన సహచరులను దారుణంగా శిలువ వేసి చంపారు. అయితే యేసు మరణం ఒక ముగింపు కాదు, అది ఒక కొత్త శకానికి ఆరంభం. ఆయన మరణం తర్వాత ఆయన శిష్యులు ఆ బోధనలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారు. యేసును అన్యాయంగా చంపారన్న భావన ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. కాలక్రమేణా రోమన్లు కూడా యూదులకు వ్యతిరేకంగా మారారు. యూదు మతం నుండి విడివడి క్రీస్తు బోధనల ఆధారంగా క్రైస్తవ మతం ఒక ప్రత్యేక శక్తిగా అవతరించింది. యేసు మరణానికి కారణమైన జెరూసలేం నేటికీ ఇజ్రాయెల్–పాలస్తీనా వివాదాలకు కేంద్ర బిందువుగా యేసు జీవితం, మరణం, పునరుత్థానం అనేవి కేవలం మతపరమైన అంశాలే కాదు మానవ చరిత్రను మలుపు తిప్పిన సంఘటనలు. అందుకే ప్రతి ఏటా క్రిస్మస్ రూపంలో ఆ జ్ఞాపకాలను ప్రపంచం స్మరించుకుంటుంది...!

?? బి. నాగేశ్వరరావు.

## క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ వకుల్ జిందల్ శుభాకాంక్షలు



**గుంటూరు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని గుంటూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్ ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు ప్రపంచానికి అందిం చిన శాంతి, ప్రేమ, త్యాగం, సహనం వంటి విలువలు నేటి సమాజానికి మరింత అవసం ́మని ఆయన పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ అనేది పరస్పర సోదరభావం, మానవత్వాన్ని గుర్తుచేసే మహత్తర సందర్భమని పేర్కొంటూ, ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో నిస్సహాయుల పట్ల కరుణ, సాటి మనుషుల పట్ల ప్రేమ పెరిగితేనే సామాజిక ఐక్యత బలపడుతుందని ఆయన అన్నారు.క్రిస్మస్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రధాన చర్చిలు, ప్రార్థనా మందిరాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ పర్వదినం జిల్లా ప్రజల జీవితాల్లో ఆనందం, వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## నందిగామలో ఫుడ్ పాయిజన్..!!

### 10 మందికి తీవ్ర అస్వస్థత..!!



**నందిగామ/జి.కొండూరు:( డిసెంబర్ 24, ప్రజా జ్యోతి బ్యూరో జి.కొండూరు):** నందిగామలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపుతుంది. విషపుకాయలు తిని 10 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.బాదం కాయలు అనుకోని 10 మంది విషపు కాయలు తిన్నారు. దీంతో వారంతా వాంతులు, విరేచనాలతో బాధ పడుతుండటంతో...ఈ మేరకు వారిని వెంటనే ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యం అందిస్తున్నారు. పొరపాటున ఈ కాయలు తిన్నారా?లేదా తెలిసే తిన్నారా.? అనేది తెలియాల్సి ఉంది. అయితే ఈ ఘటన స్థానికల్లో భయాందోళనలు కలిగించాయి.

## క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి గంట నరహరి



రాష్ట్రాన్ని అద్భుతంగా నడిపించే సత్తా ఉన్న నాయకుడు వైఎస్ జగన్ మాత్రమేనని రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి గంటా నరహరి అన్నారు. గుత్తిలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి గుంతకల్ గుత్తి పామిడి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంట నరహరి ప్రస్తుత కూటమి పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మళ్లీ జగనన్నను అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, మరొకసారి గుంతకల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## క్రైస్తవ సోదరి సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.. మట్ల శాంతి




**ఉదయగిరి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మాట్లాడుతూఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. "ఏసుక్రీస్తు" ప్రంపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతి దూత అని ఆమె పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రజలు జాగ్రత్తగా సంతోషంగా మీ కుటుంబ సభ్యులతో కలిసి సాటి సహోదరులతో కూడా కలిసి మెలిసి జరుపుకోవాలని ప్రపంచమంతా జరుపుకునే పండుగ ఏదైనా ఉందంటే అది ఒక క్రిస్మస్ అని ఆమె అన్నారు. కార్యక్రమంలో మట్ల లక్ష్మయ్య మట్ల రామయ్య పాల్గొన్నారు.

## గుడిబండ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని వెంటనే నియమించాలి

### ఉన్నతాధికారుల దృష్టికి ప్రజల విజ్ఞప్తి




**గుడిబండ, డిసెంబర్ 24(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని గుడిబండ పంచాయతీ కార్యాలయంలో రెగ్యులర్ కార్యదర్శి లేక ప్రజలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ప్రకాష్ డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతితో అగళి మండలానికి బదిలీ అయ్యారు. అప్పటి నుండి కార్యదర్శి లేకపోవడంతో ప్రజలకు సేవలందించడంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఇక గుడిబండ పంచాయతీని విభజించేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ, విభజన ప్రక్రియ సిబ్బంది కొరత వల్ల నిలిచిపోయింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారులు తక్షణమే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన...మన ఫౌండేషన్ అధినేత మన్నేటి



**ఉదయగిరి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు కూటమి నాయకులకు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ కరుణ, , ప్రేమ, సహనం, దయాగుణం ప్రజలకు యేసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నతుని ప్రేమ కరుణ కటాక్షములు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సదా కాలం ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి అన్నారు . గురువారం క్రిస్టమస్ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మరియు 8 మండలాల క్రిస్టియన్ సోదరులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ. ఎన్నో శ్రమలను అవమానాలను ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో వారికి తోడుగా ఉండి సర్వ మానవాళి పాప పరిహారార్థ నిమిత్తమై దివి నుంచి భూమికి దిగివచ్చిన మహానీయుడు సర్వలోక రక్షకుడు అయినటువంటి యేసుక్రీస్తు పుట్టినరోజు ప్రపంచమంతా జరుపుకునే మహా సంతోషకరమైన దినమని ఈ పండుగను ప్రపంచమంతా ఎంతో ఆడంబరంగా జరుపుకునే ఏకైక పండగ ఏదైనా ఉంది అంటే అది ఒక్క క్రిస్టమస్ ఎంతో ఆడంబరంగా జరుపుకునే ఏకైక పండగ ఏదైనా ఉంది అంటే అది ఒక్క క్రిస్టమస్ అని ఆయన అన్నారు ప్రజలందరికీ సంతోషకరమైన వార్త యేసుక్రీస్తు జన్మదినము అన్ని ప్రాంతాల వారు అన్ని దేశాల వారు ఐక్యత కలిగి సహోదర భావంతో ప్రేమ కలిగి జరుపుకునే గొప్ప మహత్కరమైన యేసుక్రీస్తు జన్మదినముని ఆయన అన్నారు క్రిస్టమస్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరు సంతోషంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలతో సంతోషంగా క్రిస్టమస్ పండుగను జరుపుకోవాలని ఆయన అన్నారు క్రిస్టమస్ జరుపుకుంటున్న క్రైస్తవ సోదర సోదరీమణులకు కూటమి నాయకులకు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి.

## ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన.. ఓబులాపురం....



**ఉదయగిరి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి నియో జకవర్గ ప్రజలకు కూటమి నాయకులకు క్రైస్తవ సోదర సోదరీ మణులకు క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సెల్ పార్లమెంటు అధ్య క్షులు డాక్టర్ బిషప్ ఓబులాపురం దేవ ప్రసన్న మాట్లాడుతూ.... కరు ణ, ప్రేమ, సహనం, దయాగుణం ప్రజలకు యేసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నతుని ప్రేమ కరుణ కటాక్షములు ఉద యగిరి నియోజకవర్గ ప్రజలకు సదా కాలం ఉండాలని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ బిషప్ ఓబులాపురం దేవప్రసన్న అన్నారు . గురువారం క్రిస్టమస్ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మరియు 8 మండలాల క్రిస్టియన్ సోదరులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ. ఎన్నో శ్రమలను అవమానాలను ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో వారికి తోడుగా ఉండి సర్వ మానవాళి పాప పరిహారార్థ నిమిత్తమై దివి నుంచి భూమికి దిగివచ్చిన మహానీయుడు సర్వలోక రక్షకుడు అయినటువంటి యేసుక్రీస్తు పుట్టినరోజు ప్రపంచమంతా జరుపుకునే మహా సంతోషకరమైన దినమని ఈ పండుగను ప్రపంచమంతా ఎంతో ఆడంబరంగా జరుపుకునే ఏకైక పండగ ఏదైనా ఉంది అంటే అది ఒక్క క్రిస్టమస్ ఎంతో ఆడంబరంగా జరుపుకునే ఏకైక పండగ ఏదైనా ఉంది అంటే అది ఒక్క క్రిస్టమస్ అని ఆయన అన్నారు ప్రజలందరికీ సంతోషకరమైన వార్త యేసుక్రీస్తు జన్మదినము అన్ని ప్రాంతాల వారు అన్ని దేశాల వారు ఐక్యత కలిగి సహోదర భావంతో ప్రేమ కలిగి జరుపుకునే గొప్ప మహత్కరమైన యేసుక్రీస్తు జన్మదినముని ఆయన అన్నారు క్రిస్టమస్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరు సంతోషంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలతో సంతోషంగా క్రిస్టమస్ పండుగను జరుపుకోవాలని ఆయన అన్నారు క్రిస్టమస్ జరుపుకుంటున్న క్రైస్తవ సోదర సోదరీమణులకు కూటమి నాయకులకు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ ఓబులాపురం దేవప్రసన్న.

## సత్యసాయి సేవా మందిరంలో వ్యాసరచన పోటీలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో స్థానిక అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరంలో సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విభాగాలలో మానసవేణి కాన్వెంట్ అండ్ హై స్కూల్ విద్యార్థులు ముగ్గురు చొప్పున ఈ పోటీలలో గెలుపొందారు. ఈ సందర్భంగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జి బోయిన నరసింహ మూర్తి , సేవాదళ్ సహాయక సమన్వయ కర్త విద్యార్థులకు మెమంటోలను సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానసవేణికి చెందిన ఏ నవ్య నిహారిక జిల్లాలో మూడవ స్థానంలో నిలిచింది. అనంతరం 48 మంది మహిళలకు ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మొరసనపల్లి గ్రామ స్మశాన వాటికకు దారి, స్థల పరిశీలన



**చిలమత్తూరు, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** మండలం కేంద్రంలో మొరసన పల్లి గ్రామ స్మశాన వాటికకు సంబంధించిన దారి, దానికి కావాల్సిన స్థలమును అధికారులు, టీడీపీ నాయకులు కలిసి పరిశీలించారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ఏర్పడుతున్న ఇబ్బందులు, స్థల సరిహద్దులు, పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలన కార్యక్రమంలో టీడీపీ బీసీ మండల అధ్యక్షులు అంజి, డిప్యూటీ తహసీల్దార్ జగనాథం, వీఆర్ఓ రామాంజనేయులు, సర్వేయర్ గణేష్ తో పాటు గ్రామస్తులు క్రిష్టప్ప, నంజుండప్ప, నరసప్ప, వేమనారాయణ పాల్గొన్నారు. ఈపరిశీలన అనంతరం స్మశాన వాటిక దారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, సర్వే నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామస్థులు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కోరారు.

## నా బిడ్డ ఎవరో తెలుసా..?
## మైసా గ్లింప్స్‌లో అదరగొట్టేసిన రష్మిక




ఈ ఏడాది బాక్సాఫీస్‌ను రప్ప రప్పా ఆడించేసింది రష్మిక మందన్నా.. తను హీరోయిన్‌గా నటించిన ఛావా, థామా, కుబేర, ద గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలు వందల కోట్లు రాబట్టాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ మైసా అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం చేస్తోంది. బుధవారం (డిసెంబర్ 24న) ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది.. నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది.. దాని ఊపిరి మోయలేక, అగ్గే బూడిదైంది.. మండుతున్న నా బిడ్డని సూడలేక.." అన్న సంభాషణతో వీడియో మొదలైంది. నా బిడ్డను సంపలేక సావే సచ్చిపోయింది.. నా బిడ్డ ఎవరో తెలుసా.. అంటూ రష్మికను పవరల్‌ఫుల్ లేడీ వారియర్‌గా చూపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ నిర్మిస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కానుంది.

## నా బిడ్డ ఎవరో తెలుసా?
## మైసా గ్లింప్స్‌లో అదరగొట్టేసిన రష్మిక



ఈ ఏడాది బాక్సాఫీస్‌ను రప్ప రప్పా ఆడించేసింది రష్మిక మందన్నా.. తను హీరోయిన్‌గా నటించిన ఛావా, థామా, కుబేర, ద గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలు వందల కోట్లు రాబట్టాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ మైసా అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం చేస్తోంది. బుధవారం (డిసెంబర్ 24న) ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది.. నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది.. దాని ఊపిరి మోయలేక, అగ్గే బూడిదైంది.. మండుతున్న నా బిడ్డని సూడలేక.." అన్న సంభాషణతో వీడియో మొదలైంది. నా బిడ్డను సంపలేక సావే సచ్చిపోయింది.. నా బిడ్డ ఎవరో తెలుసా.. అంటూ రష్మికను పవరల్‌ఫుల్ లేడీ వారియర్‌గా చూపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ నిర్మిస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కానుంది.




## దండోరా' సెన్సార్ రిపోర్ట్.. బూతు పదంతో సహా 15 మార్పులు!

రవికృష్ణ, నవదీప్, నందు, మనికా చిక్కాల, బింధు మాధవి, రాధ్య, అదితీ భావరాజు, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. సినిమా చూసిన సెన్సార్ సభ్యులు ఓ బూతు పదంతో సహా మొత్తంగా 15 మార్పులు సూచిస్తూ యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేశారు. 2.16 గంటల నిడివితో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇందులో వాడిన కొన్ని బూతు పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించారు. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితనమి పేర్కొనాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. రిలీజ్‌కు ముందే బిజినెస్‌ను పూర్తి చేసుకోవటం విశేషం. చిత్రాన్ని నైజాంలో మైత్రీ మూవీస్ సంస్థ రిలీజ్ చేస్తుంటే.. ఆంధ్ర, సీడెడ్, కర్ణాటక ఏరియాల్లో ప్రైమ్ షో రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో 200కు పైగా థియేటర్స్‌లో సినిమాను అథర్వణ భద్రకాళి పిక్చర్స్ గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో అయితే నిన్ననే(డిసెంబర్ 23) ప్రీమియర్స్ పడ్డాయి.




## జపాన్‌లో 'యానిమల్' సినిమా

జపాన్‌లో ఇండియన్ సినిమాలు సత్తా చాటుతున్నాయి. ఇప్పటికే బాహుబలి మొదలుకొని కల్కి , ఆర్ఆర్ఆర్, దేవర వరకూ జపాన్‌లో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకొన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా 'యానిమల్' సినిమా విడుదల కానుంది. 2023లో విడుదలైన ఈ మూవీ ఇండియాన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక నటించారు. సందీప్ రెడ్డి మునుపటి దర్శకత్వం వహించిన కబీర్ సింగ్ మాదిరిగానే, 'యానిమల్' మూవీపై కూడా విమర్శలు వచ్చాయి. అయితే, ప్రేక్షకుల నుండి ఆదరణ లభించింది. ఆ ఏడాదలో అత్యంత చర్చనీయాంశమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు జపాన్ సినిమా మార్కెట్‌ను యానిమల్ టార్గెట్ చేస్తుంది. 2026 ఫిబ్రవరి 13న ఈ మూవీ విడుదల కానున్నట్లు టీ-సీరిస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. బాక్సాఫీస్ కలెక్షన్స్ ట్రేడ్ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ కూడా తన సోషల్ మీడియాలో ఈ ప్రకటనను పంచుకున్నారు. యానిమల్ జపాన్‌కు చేరుకుందంటూ పేర్కొన్నారు.



## విక్రాంత్ , చాందినీ చౌదరి సంతాన ప్రాప్తిరస్తు..
## రెండు ఓటీటీల్లోనూ సూపర్ రెస్పాన్స్..!

విక్రాంత్ చాందినీ చౌదరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'.సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజై మంచి రెస్పాన్స్ రాబట్టుకుంది. రీసెంట్‌గా డిసెంబర్ 19 నుంచి ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో,జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా ఓటీటీలో కూడా అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తెలుగు సినిమాల్లో నవంబర్ 1 ర్యాంకింగ్‌లో నిలిచినట్టు మేకర్స్ ప్రకటించారు. అంతేకాదు అమెజాన్ ప్రైం వీడియో ఇండియాలో టాప్ 10లో నిలిచింది. కథ, సంగీతం, నటీనటుల పర్‌ఫార్మెన్స్‌కు పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందడమే కాకుండా సోషల్ మీడియాలో కూడా సూపర్ బజ్ నడుస్తోంది. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం, వెన్నెల కిషోర్, మురళీ ధర్ గౌడ్ కీలక పాత్రల్లో నటించారు. చైతన్య (విక్రాంత్) ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అతడు ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి)ని చూసి ప్రేమలో పడతాడు. వీరి ప్రేమను కళ్యాణి తండ్రి ఒప్పుకోకపోవడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా ఓ బిడ్డను కనేస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భావించి చైతన్య ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. అయితే పరీక్షలు చేయించుకోగా చైతన్యకు ఓ సమస్య ఉందని తేలుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది.. ఇంతకీ ఇద్దరికీ పిల్లలు పుట్టారా.. లేదా అనే నేపథ్యంలో సాగే కథ అందరినీ ఇంప్రెస్ చేస్తూ సాగుతుంది.



## ప్రభాస్ రాజాసాబ్‌కు లాంగ్ రన్‌టైం ఫిక్స్..
## మరి ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా..?

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న చిత్రం రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజికల్ ఆల్బమ్ నుంచి మరో సాంగ్ వస్తోంది. కాగా ఇప్పుడు రాజాసాబ్ రన్‌టైం టాపిక్ ఆసక్తికరంగా మారింది. కొన్ని సినిమాలకు కథానుగుణంగా లాంగ్ రన్ టైం ఫిక్స్ చేస్తారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలి కాలంలో వచ్చిన పుష్ప 2, అవతార్ ౩, ధురంధర్ సినిమాలు ఈ కేటగిరీలోకే వస్తాయి. ఈ సినిమాలు ౩ గంటల 20 నిమిషాలు అంతకంటే ఎక్కువ రన్‌టైంతో ఉన్నాయి. ఇదే లైన్‌లో ప్రభాస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. రాజాసాబ్ మేకర్స్ లాంగ్ రన్‌టైంకే ఎక్కువ ఆసక్తి చూపించారని ఇన్‌సైడ్ టాక్. ఫిలింనగర్ సర్కిల్ కథనాల ప్రకారం రాజాసాబ్ రన్ టైం 3 గంటలు ఉందట. మారుతి టీం టైటిల్స్,క్రెడిట్స్‌తో కలిపి ఈ రన్‌టైం ఫిక్స్ చేసినట్టు టాక్. అంటే మరీ సాగదీసిన ఫీలింగ్ అనిపించదని.. ఇంతకంటే ఎక్కువ రన్‌టైం ఉన్న సినిమాలను చూస్తే అర్థమవుతోంది. రన్ టైం విషయంలో యాక్షన్ ప్యాక్‌డ్ సినిమాల ట్రెండ్‌తో పోలిస్తే రాజాసాబ్ హార్రర్ కామెడీ కావడం.. గ్లామరస్ కోటెంట్‌తోపాటు రొమాన్స్, సాంగ్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో ఉండే రన్‌టైంను సంక్రాంతి సీజన్‌కు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com